
ప్రజాశక్తి
గురువారం 18 ఏప్రిల్ 2024
8 పేజీలు



తిరుపతి



చిత్తూరు



ఎన్నికల 'వ్యాపారం' అదిరింది

- పలు రంగాల వారికి ఉపాధి
- బ్యానర్లు మొదలు క్యాటరింగ్ వరకూ
- ప్రచార సామగ్రికీ మంచి ఆదరణ
- ఖర్చుకు వెనుకాడని బూర్జువా అభ్యర్థులు



ప్రజాశక్తి - తిరుపతి

సార్వత్రిక ఎన్నికల నగరా పలు రంగాల వారికి ఉపాధి కల్పిస్తోంది. ఈ వ్యాపారం ఐదేళ్లకోసారి మాత్రమే లభిస్తుంది. ఎన్నికల ప్రచారంలో ప్రధాన పాత్ర పోషించే వివిధ వత్తుల వారికి డిమాండ్ పెరిగింది. ఎన్నికల రాకతో వారి పంట పండుతోంది. కాసుల వర్షం కురుస్తోంది. ఇందుకు కావలసిన సంరంజామాను ముందస్తుగానే సమకూర్చుకునే పనిలో పడ్డారు. సీట్లు ఖరారు కాక ముందు నుంచే అభ్యర్థులు ప్రచారానికి, ఏర్పాట్లు, ఎన్నికల సామగ్రి కోసం ఉరుకులు పరుగులు పెట్టారు. తిరుపతి, చంద్రగిరి నియోజక వర్గాల్లో అధికార పార్టీ ముందుగానే అభ్యర్థులను ప్రకటించడంతో అందుకు తగ్గ ఏర్పాట్లకు సన్నద్ధమయ్యారు. బ్యానర్ల ప్రింటింగ్ మొదలు.. వాటిని కట్టేవారి నుంచి ప్రచార రథాలు నడిపే డ్రైవర్లు, వంట మాస్టర్లు, క్యాటరింగ్‌లు, హెూటళ్లు, సప్లయి చేసేవారు ఇలా ప్రతీ ఒక్కరికి చేతి నిండా పనే. వీరి వ్యాపారం మూడు ఆర్డర్లు, ఆరు అడ్వాన్సులుగా సాగుతోంది. దాదాపు రెండు నెలల పాటు తమ వ్యాపారానికి ఢోకా లేదన్న ధీమాతో ఉత్సాహంగా ఉన్నారు.

ఆటోనగర్‌లో ప్రచార రథాలు

తక్కువ సమయంలో ఎక్కువ ప్రాంతాలను చుట్టి రావడానికి అభ్యర్థులు ప్రచార రథాలను నమ్ముకోవడంతో వాటిని తయారు చేసేవారికి యమ డిమాండ్ పెరిగింది. ఆయా పార్టీల అభ్యర్థులు వాటిని తయారు చేసేవారి వద్దకు పరుగులు పెడుతున్నారు. ఆకర్షణీయమైన ప్రచార రథాలు చేయించుకునేందుకు అభ్యర్థులు ఎక్కువ మొగ్గు చూపుతున్నారు. ఖర్చుకు వెనకాడడం లేదు. టెక్నాలజీ పెరగడంతో ఈ రథాల రూపు రేఖలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. డిజిటల్ ఫ్లెక్సీలను రథాలకు అమర్చుతున్నారు. ఇందుకోసం తయారీదారులు ఇదే అవకాశంగా భారీగా డబ్బులు వసూలు

2లో

నేడు ఎన్నికల నోటిఫికేషన్

నేటి నుంచి నామినేషన్ ప్రక్రియ ప్రారంభం



ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ఎన్నికల నోటిఫికేషన్‌ను గురువారం ప్రకటించనున్నారు. దీంతో సార్వత్రిక, సాధారణ ఎన్నికల్లో భాగగా నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా అభ్యర్థులు నామినేషన్ ఇవ్వాల్సిన కేంద్రాలను ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు.

తిరుపతి జిల్లాలో నామినేషన్ కేంద్రాలివే

– తిరుపతి (ఎస్‌సి) పార్లమెంట్ నియోజకవర్గం : ఆర్ఒ ప్రవీణ్‌కుమార్, కలెక్టరేట్
– గూడూరు (ఎస్‌సి) అసెంబ్లీ : ఆర్ఒ, ఎం.కిరణ్‌కుమార్, ఆర్డీవోకేంద్రం
– సూళ్లూరుపేట (ఎస్‌సి) అసెంబ్లీ, ఆర్‌డిఒ ఆర్.చంద్రముని, సూళ్లూరుపేట తహశీల్దార్ కార్యాలయం నామినేషన్ కేంద్రం
– వెంకటగిరి అసెంబ్లీ : ఆర్ఒ ధ్యానచంద్ర, జేసీ, నామినేషన్ కేంద్రం వెంకటగిరి మున్సిపల్ కార్యాలయం
– చంద్రగిరి అసెంబ్లీ : ఆర్ఒ, ఎ.నిషాంత్‌రెడ్డి, ఆర్‌డిఒ, నామినేషన్ కేంద్రం తిరుపతి ఆర్డీవో కార్యాలయం
– తిరుపతి అసెంబ్లీ : ఆర్ఒ అదితిసింగ్, నగర పాలక కమిషనర్, నామినేషన్ కేంద్రం తిరుపతి అర్బన్ తహశీల్దార్ కార్యాలయం
– శ్రీకాళహస్తి అసెంబ్లీ: ఆర్ఒ ఎన్.రవి శంకర్‌రెడ్డి, ఆర్డీవో, నామినేషన్ కేంద్రం ఆర్డీవో కార్యాలయం
– సత్యవేడు (ఎస్‌సి) అసెంబ్లీ : ఆర్ఒ నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, తిరుపతి, నామినేషన్ కేంద్రం సత్యవేడు తహశీల్దార్ కార్యాలయం

ఎన్నికల షెడ్యూల్

నోటిఫికేషన్ తేది : ఏప్రిల్ 18న
నామినేషన్ల స్వీకరణకు చివరి తేది : ఏప్రిల్ 25న
నామినేషన్ల పరిశీలన : ఏప్రిల్ 26న
నామినేషన్ల ఉపసంహరణ : ఏప్రిల్ 29న
పోలింగ్ తేది : మే 13న
కౌంటింగ్ తేది : జూన్ 4న
పార్లమెంట్ నియోజకవర్గాలు : 1
అసెంబ్లీ నియోజకవర్గాలు : 7
మొత్తం ఓటర్ల సంఖ్య ఏప్రిల్ 7 నాటికి : 18,03,211
పురుషులు : 8,78,708
స్త్రీలు : 9,24,321
థర్డ్ జెండర్ : 182
సర్వీసు ఓటర్లు: 868మంది



హెల్ప్‌డెస్క్

2లో

శ్రీవారి సేవలో పివి సింధు

ప్రజాశక్తి- తిరుమల

తిరుమల శ్రీవారిని బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ.సింధు దర్శించుకున్నారు. బుధవారం ఉదయం వీఐపీ ప్రారంభ విరామదర్శన సమయంలో సింధు కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. అనంతరం సింధు కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకుని హుండీలో కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో సింధు కుటుంబానికి పండితులు వేద ఆశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. శ్రీ రామనవమి పర్వదినాన శ్రీవారి దర్శన భాగ్యం కలగడం చాలా సంతోషంగా ఉందని, జరగబోయే టోర్నమెంట్లో విజయం సాధించాలని శ్రీవారిని కోరుకున్నట్లు సింధు తెలిపారు.



దర్శనం అనంతరం ఆలయం ఎదుట పివి సింధు

టిడిపి × వైసిపి

- ఆర్‌పిలతో మంత్రి పెద్దిరెడ్డి సమావేశం
- నామినేషన్‌కు జనాల బాధ్యత వారిదే
- టిడిపి శ్రేణులు వీడియో తీశారని దాడి
- పుంగనూరులో ఇరు గ్రూపులూ పోలీసులకు ఫిర్యాదు

ప్రజాశక్తి - పుంగనూరు

వలంటీర్లే కాదు, డ్వాక్రా సంఘాలతోనూ సమావేశాలు నిర్వహించరాదని తాజాగా ఎన్నికల కమిషన్ హుకుం జారీ చేసింది. అయితే పుంగనూరు మున్సిపాలిటీ పరిధిలోని ఆర్‌పిలతో మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బుధవారం సమావేశం కావడం ఉద్రిక్తతకు దారితీసి, పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకోవడం వరకూ వెళ్లింది. ఆర్‌పిలతో సమావేశమైన దృశ్యాలను టిడిపి శ్రేణులు తెలుసుకుని వీడియో తీయడంతో ఇరు గ్రూపులూ గొడవపడి చొక్కాలు చించుకునే స్థాయికి వెళ్లారు. స్థానికుల వివరాల మేరకు...

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శుక్రవారం నామినేషన్ వేసేందుకు జన సమీకరణ బాధ్యత పుంగనూరు మున్సిపాలిటీలో ఆర్పీలకు బాధ్యత కేటాయిస్తూ రహస్య సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. దీనిని గమనించిన తెదేపా నాయకులు

2లో



వైసిపి శ్రేణుల దాడిలో చొక్కా చినిగిపోయి ఉన్న హేమాద్రి

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల 'వ్యాపారం'...అదిరింది..!

చేస్తున్నారు. అభ్యర్థుల ప్రచార వాహనాలకు మూడు వైపుల ఫ్లెక్సీలు, లోపల డీజే ఏర్పాటు చేస్తున్నారు. డీజేలకు డిమాండ్ పెరిగింది. ఒక్కో వాహనానికి రూ.4000 నుంచి రూ.6000 వరకు ఖర్చు చేస్తున్నారు. అభ్యర్థి వెంట 5 నుంచి 10 వరకు వాహనాలు వినియోగిస్తున్నారు. అభ్యర్థుల ప్రచారం జానపద కళాకారుల బందం సందడితో సరికొత్త శోభను సంతరించుకుంటోంది. ఊరూరా తిరుగుతూ పాట, మాటలతో సందడి చేసి రోజుకు రూ.10వేల వరకు పొందుతున్నారు. గాయకులతో పాటలు పాడించి, సీడీలను రూపొందించడం ద్వారా రూ.వేలల్లో ఆర్జిస్తున్నారు.

విందు.. పసందు



ప్రచారానికి వచ్చే వారికి ఉదయం అల్పాహారం, సాయంత్రం, రాత్రి భోజనం వసతి కల్పిస్తున్నారు. వ్యక్తికి అల్పాహారం మధ్యాహ్నం, రాత్రి భోజనానికి ఏర్పాట్లు చేస్తుండడంతో వంట వాళ్లకు, క్యాటరింగ్‌కు విపరీతమైన గిరాకీ ఏర్పడింది. అభ్యర్థులు ప్రచారంలో పాల్గొనే ఒక్కో వ్యక్తికి రోజుకు రూ.100నుంచి 180 పైగా ఖర్చు చేస్తున్నారు. తిరుపతి లో అధికార పార్టీ అభ్యర్థి ప్రముఖ క్యాటరింగ్ నిర్వాహకునికి ఈ బాధ్యతలు ఇవ్వగా, కూటమి అభ్యర్థి మాత్రం తన సామాజిక వర్గానికి చెందిన ఓ హెూటల్ కు కాంట్రాక్ట్ ఇచ్చారు. అయితే చంద్రగిరి నియోజకవర్గంలో మాత్రం మంగళం, తిరుచానూరు, తుమ్మలగుంట చంద్రగిరి ప్రాంతాల్లో మాస్టర్లచే వంటలు చేయిస్తుందటం గమనార్హం.

ఫోటో, వీడియో గ్రాఫర్లకూ ఉపాధి

అభ్యర్థుల ప్రచార చిత్రాలు, వీడియోలు తీసేందుకు ఫొటో, వీడియోగ్రాఫర్లకు మంచి డిమాండ్ ఉంటుంది. ఎన్నికల ప్రచారం పూర్తయ్యే వరకు ఒక్కో ఫొటోగ్రాఫర్ రూ.30 వేల నుంచి రూ.50వేలు, వీడియోగ్రాఫర్‌కు రూ.50వేల నుంచి 75వేల వరకు చార్జీలు తీసుకుంటున్నారు. నిన్న మొన్నటి వరకు ఖాళీగా ఉన్న తిరుపతి ,మంగళం, చంద్రగిరి ప్రాంతాల్లోని పలువురు ఫోటోగ్రాఫర్లు వీడియో గ్రాఫర్లు బిజీబిజీగా ఉండడం గమనార్హం.



టెంటు యజమానులకు గిరాకీ

టెంట్‌హౌస్ యజమానులు కుర్చీకి రూ.10, టెంట్ సైజ్‌ను బట్టి రూ.వెయ్యి నుంచి రూ.3వేల వరకు వసూలు చేస్తున్నారు. స్టేజీ నిర్మాణం రూ.2వేల నుంచి రూ.5వేలు డిమాండ్ చేస్తున్నారు. కరపత్రాలు, ఫ్లెక్సీల దుకాణాలు కళకళలాడుతున్నాయి. ఒక్కో అభ్యర్థికి వేలాదిగా కరపత్రాలు, ఫ్లెక్సీల అవసరం. ఒక్కో కరపత్రానికి రూ.3 నుంచి 5, ఫ్లెక్సీకి సైజును బట్టి రూ.200 నుంచి రూ.వేలల్లో ఖర్చు చేస్తున్నారు. ఈ లెక్కన అభ్యర్థికి రూ.లక్షల్లో ఖర్చు కానున్నది. ప్రచారంలో పాల్గొనేందుకు వచ్చే అభ్యర్థులకు, ప్రధాన నాయకులను స్వాగతం చెప్పే క్రమంలో స్థానిక నాయకులు పూలు, పూలదండలతో సన్మానిస్తున్నారు. పూల వ్యాపారులకు ఉపాధి లభిస్తోంది. నియోజకవర్గాల్లో కూలీలతో ప్రచారం చేపడుతున్నారు. పట్టణాల్లో రోజుకు రూ.500 నుంచి రూ.600 వరకు చెల్లిస్తుండటం గమనార్హం.

అందుబాటులోకి తిరుచానూరు రైల్వేస్టేషన్

- 8 రైళ్లకు ఇక్కడే స్టాపింగ్
- స్టేషన్ నుంచే ఆర్టీసీ బస్సులు



ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ఎట్టకేలకు తిరుచానూరు రైల్వేస్టేషన్ ప్రారంభించకనే అందుబాటులోకి వచ్చింది. తిరుపతి రైల్వేస్టేషన్ మరమ్మతుల నేపథ్యంలో అక్కడ రైళ్లను నిలిపేందుకు ప్లాట్‌ఫారాలు లేకపోవడంతో ఎనిమిది రైళ్లకు కొత్తగా నిర్మించిన తిరుచానూరు రైల్వేస్టేషన్‌లోనే నిలిపేయనున్నారు. బుధవారం నుంచి చెన్నయ్‌కి వెళ్లే రైళ్లన్నీ తిరుచానూరు రైల్వేస్టేషన్ నుంచి వెళ్లనున్నాయి. సప్తగిరి ఎక్స్‌ప్రెస్, శేషాద్రి, ఎగ్మూర్ తదితర ఎక్స్‌ప్రెస్‌లు, ప్యాసింజర్లు ఇక్కడనుంచే బయల్దేరనున్నాయి. యాత్రికులకు ఇబ్బంది కలగకుండా తిరుమలకు, రేణిగుంటకు, తిరుపతికి వెళ్లే వారి కోసం ఆర్టీసీ బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చింది. తిరుమలకు, తిరుపతికి, రేణిగుంట ఛార్జీలను ఆర్టీసీ డిపో మేనేజర్ డిస్‌ప్లే బోర్డును ఏర్పాటు చేశారు. సప్తగిరి ఎక్స్‌ప్రెస్ రావడంతో ప్రయాణికుల రద్దీ కనిపించింది. రైల్వేస్టేషన్ టిక్కెట్ బుకింగ్ కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. కేంద్ర రైల్వే మంత్రి త్వరలోనే అధికారికంగా తిరుచానూరు రైల్వేస్టేషన్‌ను ప్రారంభించనున్నారు.

వైభవంగా శ్రీరామనవమి ఉత్సవాలు

తిరుమలలో సీతారామ లక్ష్మణ స్నపన తిరుమంజనం

ప్రజాశక్తి-తిరుమల



తిరుమల శ్రీవారి ఆలయంలో బుధవారం శ్రీరామనవమి ఆస్థానాన్ని పురస్కరించుకొని శ్రీసీతారామ లక్ష్మణ సమేత హనుమంతులవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజన కార్యక్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, తోమాలసేవ, అర్చన నిర్వహించారు. అనంతరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో ఉదయం 9 నుండి 11 గంటల వరకు శ్రీ సీతారామ లక్ష్మణ సమేత హనుమంతులవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా తైత్తరీయ ఉపనిషత్తు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, పంచశాంతి మంత్రములు, దివ్యప్రభందములోని అభిషేక సమయంలో అనుసంధానం చేసే పాశురాలను వేదపండితులు పఠించారు. ఈ వేద పఠనంతో శ్రీవారి ఆలయం మరింత ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, ఈవో ఏవి ధర్మా రెడ్డి దంపతులు, ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వెదురుకుప్పం మండలంలోని దుద్దే రామానాయుడు కండ్రిగ సమీపంలో అరుణగిరిపై వెలసిన కొండ మల్లేశ్వరస్వామి వారి వివాహవేడుక అత్యంత వైభవంగా జరిగింది. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఏర్పాటు చేసింది.

ఎస్ఆర్ పురం మండలంలోని సింధురాజుపురం గ్రామంలో బుధవారం శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వైభవంగా శ్రీ సీతారాముల స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ బాలాజీ నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, కేశవ నాయుడు, మాధవ నాయుడు, బ్రహ్మయ్య నాయుడు, బాలకృష్ణ, గజేంద్ర, ప్రకాష్ యాదవ్, దేవరాజు నాయుడు, బుల్లెట్ బాబు పాల్గొన్నారు.

చిత్తూరు అర్బన్: చిత్తూరు పట్టణం టాప్‌లైన్, పి.జి.ఆర్. పోలీసు క్వార్టర్ వద్ద ఉన్న శ్రీ సీతా రామ దేవాలయాలలో శ్రీరామ నవమి పండుగ పురస్కరించుకొని చిత్తూరు ఏఆర్ పోలీసులు ఘనంగా శ్రీ సీతారామ కళ్యాణమహోత్సవంను జరిపించారు. జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్, జిల్లా ఎస్‌పి వి.ఎన్.మణికంఠ చందోలు శ్రీసీతారాముల వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. జెసి పి.శ్రీనివాసులు, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఆరిఫుల్లా, అడిషనల్ ఎస్‌పి ఏఆర్ జి.నాగేశ్వరరావు దంపతులు పాల్గొన్నారు.

చిత్తూరులో కలెక్టర్, ఎస్పీ



భక్తులకు పానకం, మజ్జిగ పంపిణీ: శ్రీరామనవమి సందర్భంగా నగరానికి చెందిన సామాజిక సేవకులు పార్థసారధి నాయుడు గిరింపేట వద్ద స్వామివారిని దర్శించుకోవడానికి వస్తున్న భక్తులకు, పాదచారులకు మజ్జిగ, పానకం అందజేశారు.

కార్వేటినగరం: శ్రీరామనవమి ఉత్సవాలను పురస్కరించుకుని రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయ ఆవరణంలో వెలసి ఉన్న శ్రీసీతరాముల వారి ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవాలు బుధవారం వైభవంగా ముగిసాయి. టీటీడీ సూపరెంటెండెంట్ ధర్మయ్య, ఆలయ అధికారులు సురేష్ కుమార్, నాగరాజు, వెంకటరమణ. వేద పండితులు నారాయణ దాసరి, గోపాలాచారి, సిబ్బంది క్రిష్ణయ్య పలువురు పాల్గొన్నారు.

పలమనేరు పట్టణంలో బలిజ సేవా సంఘం నాయకులు ఘనంగా శ్రీ సీతారామ కళ్యాణోత్సవం నిర్వహించారు. పూజా కార్యక్రమంలో మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఆర్‌వి.బాలాజీ, కుట్టి, గిరి, ఖాజా, మదన్, శ్రీధర్, నాగరాజు, రామ్మూర్తి పాల్గొన్నారు.

తవణంపల్లి మండల కేంద్రంలోని అరగొండ వీరాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. నగరి మున్సిపల్, మండలంలోని దిగువ అయనంబాకం, ఎగువ అయనంబాకం రామాలయాల్లోను, రాజుల కండ్రిగలోని రామాలయంలోను శ్రీరామనవమి ఉత్సవాలు వైభవంగా జరిగాయి.

సోమల: శ్రీరామనవమి పండుగ సందర్భంగా మండలంలోని రామాలయాలలో జైశ్రీరామ్ నినాదంతో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. మండల కేంద్రమైన సోమలలోని యోగాభిరామ స్వామి వారి ఆలయం, షిరిడి సాయి ఆలయం, పత్రపల్లి కోదండ రామస్వామి ఆలయంలో భక్తులు విశేషంగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను అందుకున్నారు.

వెంకటగిరి: మండలంలోని మొగిలి, వెంకటగిరి గ్రామంలోని సీత రామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాలను సుందరంగా అలంకరించి గ్రామంలో ఊరేగించారు. అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్ల దర్శనం చేసుకున్నారు.

(మొదటి పేజీ తరువాయి)

నేడు ఎన్నికల నోటిఫికేషన్

ఎస్ఆర్ఐ ఓటర్లు : 278 మంది
విభిన్న ప్రతిభావంతులు : 24,545
85 ఏళ్లు పైబడిన ఓటర్లు : 6,594
పోలింగ్ స్టేషన్ల వివరాలు : 2130
అనుబంధ పోలింగ్ కేంద్రాలు : 6
సహాయ కేంద్రాలు : 2136
సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల సంఖ్య : 671

ఎన్నికల పరిశీలకుల నియామకం

సాధారణ ఎన్నికలు లోక్ సభ, శాసన సభ -2024 లకు సంబంధించి జిల్లాలోని ఒక పార్లమెంట్, 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు కేంద్ర ఎన్నికల సంఘం అబ్జర్వర్‌లను నియమించినట్లు ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. తిరుపతి పార్లమెంట్‌కు జనరల్ అబ్జర్వర్‌గా కరేగౌడను, ఉజ్వల్ కుమార్ ఘోష్‌ను నియమించారు. ఖర్చుల పరిశీలకులుగా ప్రదీప్‌కుమార్ ఉంటారు. చంద్రగిరి అసెంబ్లీకి కైలాష్ వాంఖండేని నియమించారు. చంద్రగిరి, తిరుపతి, శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాలకు ఖర్చుల పరిశీలకులుగా విజి శేషాద్రి ఉంటారు. గూడూరు ఎస్సీ, సూళ్లూరుపేట ఎస్సి, వెంకటగిరి అసెంబ్లీలకు ఖర్చుల పరిశీలకులుగా మీను ను నియమించారు. పోలీసు అబ్జర్వర్‌గా అరవింద్ హెచ్ సాల్వే ఉంటారు.

హెల్ప్‌డెస్క్ ఏర్పాటు

సాధారణ లోక్‌సభ, శాసనసభ ఎన్నికలకు సంబంధించి గురువారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్ల స్వీకరణ నేపథ్యంలో కలెక్టరేట్ నందు హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటుచేశారు.

టిడిపి X వైసిపి

ఒకరు అక్కడికి వెళ్లి వీడియో తీస్తుండగా గమనించిన వైసిపి నాయకులు దాడి చేసి గాయపరిచారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఈనెల 19న శుక్రవారం నామినేషన్ వేయనున్నారు. నామినేషన్ కార్యక్రమాన్ని కనీ విని ఎరుగని రీతిలోజన సమీకరణ చేసి విజయవంతం చేయాలని వైయస్సార్సీపి నిశ్చయించుకున్నట్లు సమాచారం. అయితే జన సమీకరణ బాధ్యత పుంగనూరు మున్సిపల్ కేంద్రంలో రిసోర్స్ పర్సన్ లకు అప్పగించి విజయవంతం చేసేందుకు వారి వారి ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు.

అందులో భాగంగానే రాష్ట్ర జానపద కళల అభివద్ధి చైర్మన్ కొండవీటి నాగభూషణం ఇంటిలో ఆర్పీలతో రహస్య సమావేశాన్ని నిర్వహించారు. సమావేశ అనంతరం ఆర్పీలు ఒకరొకరే బయటకు వస్తుండగా ఈ సంఘటనను ముందుగా తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ వారు వీడియోలు ఫోటోలు తీసేందుకు అక్కడ కాపు కాసారు. ఆర్పీలు వస్తున్న దశ్యాలను వీడియోలు, ఫోటోలు తెలుగుదేశం పార్టీకి చెందిన హేమాద్రి తీస్తుండగా ఇది గమనించిన వైఎస్ఆర్సిపి నాయకులు మూకుమ్మడిగా అతనిపై దాడి చేసి పట్టుకున్నారు. అతన్ని నాగభూషణం ఇంటిలోకి తీసుకెళ్లి చితకబాదారు. వారి వద్ద నుంచి అతను తప్పించుకుని వెళ్లి అక్కడ జరిగిన సంఘటనను తెలుగుదేశం పార్టీ నాయకులకు తెలపడంతో పట్టణ నాయకులు అందరూ అక్కడకు చేరుకున్నారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారకముందే పోలీసులు టిడిపి నేతలను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. దీంతో వైసిపి నాయకులు రాష్ట్ర జానపద సజనాత్మక కళాభివద్ధి చైర్మన్ కొండవీటి నాగభూషణం, జింక వెంకట చలపతి, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, సాయి, ఇర్ఫాన్, ప్రభు, అమ్ముకుట్టి, తుంగ మంజు లపై తెలుగుదేశం పార్టీకి చెందిన చెందిన హేమాద్రి ఫిర్యాదు చేశారు. తనను బలవంతంగా ఇంటిలోకి తీసుకెళ్లి కొట్టి గాయపరిచి తన వద్ద ఉన్న సెల్ ఫోను, చైన్ లాక్కున్నారని, డ్రగ్స్ ప్యాకెట్లు ఇచ్చి టిడిపి వాళ్లు వ్యాపారం చేయమని చెప్పాలని తనపై ఒత్తిడి చేసినట్లుగా ఫిర్యాదులో పేర్కొన్నారు. టిడిపి నాయకులు సివి రెడ్డి, గిరి, సయ్యద్ సుహేర్‌బాష, ఎం.నాగరాజు, సుబ్రమణ్యం రాజు హేమాద్రికి అండగా నిలిచారు. అయితే హేమాద్రిపైన వైసిపి నాయకులు ఓ మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని ఫిర్యాదు చేసినట్లు సిఐ రాఘవరెడ్డి మీడియాకు తెలిపారు.

బస్టాండ్‌లో గుండె పోటుతో వ్యక్తి మృతి


గుండెపోటుతో మృతి చెందిన ఆదయ్య

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: బస్సు ఎక్కేందుకు వచ్చిన ఓ ప్రయాణికుడు గుండెపోటుతో కుప్పకూలి మృతి చెందిన సంఘటన స్థానిక బస్టాండులో బుధవారం చోటుచేసుకుంది. మండలంలోని బస్టాండ్ ఆవరణలో మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో వెస్ట్ వరవత్తూరు పంచాయతీకి చెందిన కొత్త కండ్రిగ గ్రామం నుండి ఎంపళ్ళ ఆదయ్య (38) బస్సు ఎక్కేందుకు బస్టాండుకు వచ్చాడు. హఠాత్తుగా గుండెపోటు రావడంతో కుప్ప కూలాడు. పక్కనే ఉన్న ప్రయాణికులు నీళ్లు తాగించి ముఖం కడిగిన తర్వాత ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు తీసుకెళ్లారు. అప్పటికే ఆదయ్య మృతి చెందినట్లు ధ్రువీకరించారు. ఆదయ్యకు భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. రోజువారి తాపీ మేస్త్రి పనికి వెళ్లేవాడు. ఎప్పటిలాగే బుధవారం మేస్త్రీ పనికి వెళ్లి ఆరోగ్యం కొద్దిగా క్షీణించి అలసటగా ఉన్న కారణంగా ఇంటికి వెళ్లిపోవ డానికి బుచ్చినాయుడు కండ్రిక బస్టాండ్‌కి వచ్చాడు. అక్కడ ఎక్కువ గుండె పోటు రావడంతో కుప్పకూలి బస్టాండ్‌లో పడుకున్నాడు. వెంటనే పరిస్థితి క్షీణించి మృతి చెందాడు. ఆదయ్య మృతి విషయాన్ని కొత్త కండ్రిక గ్రామానికి కొందరు తెలిపారు. బంధువులు వచ్చి ఆదయ్య మృత దేహాన్ని వారి గ్రామానికి తీసుకెళ్లారు.

ముగ్గురు పాత నేరస్తుల అరెస్టు

రూ.20 లక్షల నగలు స్వాధీనం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: బస్సులు, ఆటోలలో ప్రయాణించే వారిని మోసగిం చి బ్యాగుల లోని నగలు, డబ్బులు తస్కరించే ముగ్గురు పాత నేరస్తులను అదుపులోకి తీసుకు న్నట్లు క్రైమ్ సీఐ కె వెంకటరమణ తెలిపారు. స్థానిక క్రైమ్ పోలీస్ స్టేషన్లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 16వ తేది హరే రామ హరే కృష్ణ రోడ్డు, గరుడ వ్యూ పాయింట్ అతిథి గృహం వద్ద అనుమానా స్పద స్థితిలో తిరుగు తున్న ముగ్గురు పాత నేరస్తులను అదుపులోకి తీసుకున్నారు. నంద్యాలకు చెందిన వేటి లక్ష్మి (35), నెల్లూరు జిల్లా రాపూర్ కి చెందిన వనర్చి జ్యోతి (21), వనర్చి జాషువా (26)ను అదుపులోకి తీసుకొని విచారించగా, వారు పాత నేరస్తులుగా వెల్లడైందన్నారు. తిరుపతి ఆర్టీసీ బస్ స్టాండ్ లో బస్‌లు బయలుదేరే ప్రదేశం లో, రద్దీగా వున్న చోట, దేవాలయా లు, మార్కెట్‌ల వద్ద ప్రజలు, యాత్రికులు ఎక్కువగా ఉన్న సమయంలో వారి బ్యాగులో ఉన్న నగలు, పర్సులు తస్క రిస్తుండడంతో ఆ దొంగలపై నిఘా ఉంచామన్నారు. అందులో భాగంగా అనుమానా స్పదంగా ఉన్న వీరిని మంగళ వారం అదుపులో తీసుకున్నామని వారి వద్ద నుంచి 20 లక్షల రూపాయలు విలువ చేసే బంగారు నగలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసి రిమాండ ్‌కు తరలించామని పేర్కొన్నా రు. నిందితుల అరెస్టుకు కృషి చేసిన పోలీస్ సిబ్బందిని ఆయన అభినం దించారు.

ప్రతి నెలా 1వ తేదీ జీతాలు చెల్లించాలి

సిఎండికి ఏపీఎస్ఈబి ఇంజనీర్స్ అసోసియేషన్ వినతి


సిఎండికి వినతి పత్రం అందిస్తున్న ఏపీ ఎస్ఈబి ఇంజనీర్స్ ఉద్యోగులు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: విద్యుత్ ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీ జీతాలు చెల్లించాలని ఏపీ ఎస్ఇబి ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ శామ్యూల్ విజ్ఞప్తి చేశారు. విద్యుత్ ఉద్యోగుల సమస్యలపై ఏపీఎస్పిడీసీఎల్ సిఎండి కే సంతోష్ రావుకు ఏపిఎస్ఈబి ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవా రం వినతిపత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు శామ్యూల్ మాట్లాడుతూ రిటైరుమెం టు బెనిఫిట్స్ సందర్భంలో పర్సనల్ పేరుని పరిగణలోకి తీసుకోవాలని కోరారు. అలాగే పిఅండ్‌జి ట్రస్టుకు సంబంధించిన వివరాలను ప్రతి ఆరు నెలలకు ఒకసారి వెల్లడించాలని కోరా రు. మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలని, ఇటీవల ఏర్పాటైన కొత్త జిల్లాలకు అనుగుణంగా సర్కిల్స్‌ను ఏర్పాటు చేయాలని, కొత్త పోస్టుల మంజూరుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, ఉద్యోగుల కోసం మెడికల్ పాలసీని మరింత సరళీకృతం చేయాలని ఎపిఎస్పిడిసిఎల్ సిఎండికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఈబి ఇంజనీర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె నాగప్రసాద్, డిస్కం కార్యదర్శి పుల్లా బాలాజీ, ఉపాధ్యక్షులు ఉయ్యాల రమేష్, సభ్యులు నాగరాజు, జయప్రకాష్, నాగ మునస్వామి, బాషా, రంగస్వామి, స్వరూప్, స్వాతి, వెంకటలక్ష్మి, చింతం బాలాజీ, మాధవరావు, రమేష్, భాస్కర్ నాయుడు పాల్గొన్నారు.

కార్మికులకు భద్రత కల్పించాలి: సిఐటియు

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలంలోని పెన్నేపల్లి గ్రామంలోని యంఎస్ అగర్వాల్ ఐరన్ కంపెనీలో కార్మికులకు భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా నాయకు లు శివకవి ముకుంద డిమాండు చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆ ఫ్యాక్టరీలో కార్మికుడిగా పనిచేస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన పరమేష్ కుమార్ (23) మూడు రోజుల క్రితం అగ్ని ప్రమాదానికి గుర య్యాడని, కంపెనీ యాజమాన్యం చికిత్స నిమి త్తం తిరుపతి రుయా హాస్పిటల్‌కి తరలిం చిందని, చికిత్స పొందుతుండగా పరిస్థితి విషమించి పరమేష్ కుమార్ మంగళవారం మృతి చెందాడు. ఈ విషయంపై సిఐటియు జిల్లా నాయకులు శివకవి ముకుంద స్పందించి ఆ పరిశ్రమ యాజమాన్యంతో మాట్లాడామని తెలిపారు. కంపెనీలో మొత్తం 400 మంది కార్మికులు వున్నారని, వారిలో ఎక్కువగా బీహార్‌కు చెందినవారే నని స్థానికంగా కనీసం 50 మంది కూడా లేరని తెలిపారు. బీహార్ వారికి పిఎఫ్ బీహార్ కార్మికులకు కాంట్రాక్టర్ శ్రీ గణేష ఎంటర్‌ప్రైజెస్ పేరుతో కడుతున్నట్లు కంపెనీ యాజ మా న్యం తెలి పిందన్నారు. ఈ కంపెనీలో పనిచేస్తున్న 400 మంది కార్మికులు ఉండటానికి పరిశ్రమలలో రూములు ఏర్పాటు చేశామని, వారికి నెలకు 18 వేల రూపాయలు వేతనం ఇస్తామని తెలిపారన్నారు. ఈ పరిశ్రమ వలస కార్మికులని పనిలో ఉంచుకోవ డానికి కార్మిక అధి కారుల నుండి అనుమతి పొందారా? లేదా తెలియా లన్నారు. ఈ విషయమై లేబర్ అధికారులను కలిసేందు కు పలుమార్లు ప్రయత్నిం చినా ఫోన్ చేసినా ఎలాంటి స్పందన లేదని తెలిపారు. పరమేష్ కుమార్ మృత దేహాన్ని వారి రాష్ట్రానికి తీసుకెళ్ల డానికి అంబు లెన్స్‌ను కంపెనీ యాజమాన్యం ఏర్పాటు చేసి, దహన ఖర్చులకు 50 వేలు రూపాయలు ఇవ్వాలని, ప్రమాదం లో చనిపోయిన కార్మికుని కుటుంబానికి రూ.20 లక్షలు నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. అతనికి రావలసిన పిఎఫ్, వేతనం , తదితరాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నెల్లూరు, తదితర అధికారులకు ఫిర్యాదు చేశా మన్నారు. అధికారులు ఆ కంపెనీలు సేఫ్టీ అండ్ సెక్యూరిటీ పూర్తిగా సమీక్షించాలని డిమాండ్ చేశామని పేర్కొన్నారు.

నేడు గాలి భానుప్రకాష్ నామినేషన్



ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : నగరి నియోజకవర్గ టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా గురువారం ఉదయం 9గంటలకు నగరి ఎమ్మార్వో కార్యాల యంలో తాను నామినేషన్ దాఖలు చేయనున్నట్లు గాలి భానుప్రకాష్ బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 8.30గంటలకు నగరి కొత్తపేటలోని వినాయకుడి గుడి నుంచి ప్రత్యేక పూజల అనంతరం ర్యాలీగా బయలుదేరి వెళుతున్నట్లు తెలిపారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి టీడీపీ కూటమి సభ్యులు, తన తండ్రి ముద్దుకృష్ణమనాయుడు అభిమానులు, శ్రేయోభిలాషులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రజలు హాజరు కావాలని పిలుపు నిచ్చారు.

నాటు సారా స్వాధీనం

ఒకరు అరెస్ట్

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : నాటు సారా విక్రయిస్తుండగా వ్యక్తిని అరెస్టు చేయడంతో పాటూ అతని వద్ద వున్న 10 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ రాజ కుల్లాయప్ప తెలిపారు. ఆయన కథనం మేరకు..ఎస్ఆర్ పురం మండలంలోని కటిక పల్లి గ్రామ పంచాయతీ కటికపల్లి గ్రామానికి చెందిన వెంకటయ్య కుమారుడు చంగల్ రాయలు 10 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఎస్ఐ అందించిన సమాచారంతో తమ సిబ్బందితో కలిసి కాపు కాసి దాడి నిర్వహించగా 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని సీజ్ చేసి నట్లు తెలిపారు. చంగల్ రాయులును జ్యుడీషియల్ కస్టడీకి పంపినట్లు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

వైసిపి నుండి టిడిలో చేరిక

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: సత్యవేడు నియోజకవర్గం నారాయణవరం మండలం కళ్యాణపురం పంచాయతీలోని వైసిపి వైస్ సర్పంచ్ హేమాద్రి, సత్యవేడు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి అభిమానుల సమక్షంలో టిడిపిలో చేరారు. వీరితోపాటు జనసేనకు చెందిన సాయి, సాగర్, కుమార్ స్వామి బాలు షణ్ముగం అశోక్ నిఖిల్ సాయి కామేష్ విజయ్ జ్యోతి ప్రకాష్ ఎమ్మెల్యే ని కలిసి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కోనేటి సుమన్ కుమార్, ఎన్ భాస్కర్, టిడిపి కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు

చంద్రబాబు హామీతో లైన్ క్లియర్

రెండు, మూడు రోజుల్లో టిడిపిలోకి బడి సుధాయాదవ్


చంద్రబాబును కలిసిన బడి సుధాయాదవ్

ప్రజాశక్తి -రామచంద్రాపురం: చంద్రగిరి టిడిపి టిక్కెట్ ఆశించి నిరాశ చెందిన రాష్ట్ర ఒబిసి ఫోరం కన్వీనర్ బడి సుధాయాదవ్ కు ఊరట లభించింది. మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు హామీతో ఆ పార్టీలో చేరేందుకు లైన్ క్లియర్ అయింది. బుధవారం బడి సుధాయాదవ్ హైదరాబాద్ లో చంద్రబాబు నివాసంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శ్రీవారి ప్రసాదాలు అందించారు. ఇద్దరూ దాదాపు గంటపాటు సమావేశమయ్యారు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో చంద్రగిరి టిక్కెట్ కేటాయించలేక పోయామని చంద్రబాబు తెలిపారు. చంద్రగిరిలో పులివర్తి నాని విజయానికి కృష చేయాలని సూచించారని తెలిపారు. మన ప్రభుత్వం ఏర్పడ్డాక గౌరవప్రదమైన స్థానం లభిస్తుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. రెండు రోజుల క్రితం యువనేత నారా లోకేష్ తో కూడా బడి సుధా యాదవ్ భేటీ అయ్యారు. తన అనుచరులు, శ్రేయోభిలాషులు, పంచాయతీ ప్రజలు, ముఖ్యంగా తన రాజకీయ గురువర్యులు గల్లా అరుణకుమారి, గల్లా జయదేవ్ తో చర్చలు ముగిశాయి. అందరూ సానుకూల దృక్పథంతో ఉన్నట్లు బడి సుధాయాదవ్ తెలిపారు. మరో రెండు మూడు రోజుల్లో తన అనుచరగణం తో నారా లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరనున్నట్లు ప్రకటించారు. ఇంత కాలం నన్ను నమ్మి తన వెంట నడిచిన ఆత్మీయులు, అనుచరులు, శ్రేయోభిలాషులు తన ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తారని ఆశిస్తున్నానని తెలిపారు.

'ప్రజల కోసం పుట్టిన కుటుంబం వంగవీటి' : పులివర్తి నాని


సమావేశంలో మాట్లాడుతున్న వంగవీటి రాధా

ప్రజాశక్తి -రామచంద్రాపురం (చంద్రగిరి): వంగవీటి కుటుంబం పదవుల కోసం పుట్టలేదని ప్రజల కోసం పుట్టిందని చంద్రగిరి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. బుధవారం చంద్రగిరి మండలం, తొండవాడలో ఓ ప్రైవేట్ కళ్యాణ మంటపంలో పులివర్తి నాని ఆధ్వర్యంలో బలిజ కుటుంబ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాపు ఉద్యమ నేత వంగవీటి రంగా తనయుడు వంగవీటి రాధా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన, బిజెపి నేతలు వారికి స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం సి.మల్లవరం జంక్షన్ నుంచి తొండవాడ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సభను ఉద్దేశించి పులివర్తి నాని ప్రసంగించారు. బలిజలు ఆత్మీయ సమావేశం విచ్చేసిన వంగవీటి రాధ కు ధన్యవాదాలు తెలిపారు. స్వర్గీయ వంగవీటి రంగా ఓ కులానికి, వర్గానికి చెందిన వ్యక్తి కాదని కీర్తించారు. నిరంతరం బడుగు బలహీన పీడిత వర్గాల తరపున పోరాటం చేస్తూ ప్రాణత్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. మహా కూటమి ఉమ్మడి అభ్యర్థి గా పోటీ చేస్తున్న తనను ఆదరిస్తే న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు గా అన్ని వర్గాలకు పదవులు ఇచ్చానని ఆయన గుర్తు చేశారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గెలిచిన తర్వాత బలిజ, ఇతర ఏ కులాలకు పదవులు ఇవ్వలేదు.. ఆయన కుటుంబ సభ్యులకు మాత్రం పదవులు కట్టబెట్టారని విమర్శలు గుప్పించారు. తన తండ్రి వంగవీటి రంగా స్ఫూర్తితో ప్రజల కోసం రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ తరపున ప్రచారం చేస్తున్నానని వంగవీటి రాధాకృష్ణ అన్నారు. పులివర్తి నానిని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి అధ్యక్షుడు సి ఆర్ రాజన్, బలిజ సంఘం నాయకుడు సింగంశెట్టి సుబ్బరామయ్య, జనసేన నియోజకవర్గ కన్వీనర్ దేవర మనోహర్, మేడసాని పురుషోత్తమ నాయుడు, మండల టిడిపి అధ్యక్షుడు వి సుబ్రహ్మణ్యం నాయుడు, మాజీ ఎంపీపీ డి బిందు మాధవి, మహిళా జిల్లా కార్యదర్శి లంకెల లలిత, టిడిపి తెలుగు యువత జిల్లా కార్యదర్శి జెడి జగన్, ఎస్ గౌస్ బాషా, లో శెట్టి రూపు రాయల్, బొడ్డు మధుసూదన్ రాయల్, గజ్జల మహేష్, నియోజకవర్గంలోని బలిజ సంఘం నాయకులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

IN THE COURT OF THE 7TH ADDITIONAL DISTRICT JUDGE::GUDUR
GOP No.4/2024

In the matter of the minior Vakati Suhas Reddy, S/o. Late Vakati Krishna Reddy, aged about 14 years, Hindu, Student, R/o. Door No.2-133, Kuchiwadapalem Village, Naidupeta Mandal, Tirupati District, A.P.

(In the matter of permisssion to the petitioner to sell the petition schedule sale of the house site belonging to the minor)

Vakati Bhargavi, W/o. Late Krishna Reddy,
Hindu, House Maker, aged about 42 years
R/o. at Door No.2-133, Kuchiwadapalem Village,
Naidupeta Mandal, Tirupati District. **...Petitioner**

Vs

Nill **... Respondent**

జనరల్ నోటీసు

పై నెంబరు పిటీషనర్‌కు మైనరు కుమారుడు అయిన వాకాటి సుహాస్‌రెడ్డి ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని (1/2 భాగం) మైనరు తరపున తల్లి గారైన వాకాటి భార్గవి ఇతరులకు విక్రయించటకు పర్మిషన్ కోరుతూ పిటీషనరుపై తెలిపిన కోర్టులో GOP No.4/2024ను దాఖలు చేసి వున్నందున సదరు పిటీషన్ విషయమై ఎవ్వరికైన ఆభ్యంతరములు ఉన్న యెడల తేది 29.04.2024న ఉదయం 10:30 గం॥లకు పై తెలిపిన కోర్టు నందు హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల పై కేసు పరోక్షమున తీర్మానించునని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

SCHEDULE

Thirupati District previously S.P.S.R. Nellore District, Naidupet Sub-Registration Naidupet Town and Mandal, Naidupet Municipality, Vinnamala Grama Majara, 4th Ward, 6th Block, Armugam Nagar, towards South Door No.4-6-16, Ptta No.291, Survey No.312 and 313 మొత్తం విస్తీర్ణం ఎ-2-12 సెంట్లు, మొత్తం రెండు సర్వే నెంబర్లలో ఎ.2.86 సెంట్లు విస్తీర్ణంలో క్రింది తెలిపిన హద్దులలో

East : 16 Feet Width Road,
South : House Site of Vatturuchem Chenchu Krishnaiah
West : House Sites of Sathamichina Munemma and Shaik Karimulla
North : House and House Site of M.Penchalamma

MEASUREMENT

East : 32 Feet
South : 63 Feet
West : 32 Feet
North : 62 Feet

House site of total extent of 2008 Sq.Ft. or 223 1/9 Sq Yards or 187.41 Sq.Meters within the above boundaries 1/2 share the minor ward Vakati Suhas Reddy.

పసల చెంగయ్య, B.Com, LL.B.
పిటీషనరు తరపు న్యాయవాది
నాయుడుపేట, సెల్ : 7382020663

ప్రజాశక్తి
www.prajasakti.com
చిత్తూరు - తిరుపతి
గురువారం 18 ఏప్రిల్ 2024





సార్వత్రిక రణభేరి



మహిళల సంక్షేమం టిడిపి తోనే సాధ్యం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్
మహిళల సంక్షేమం తెలుగుదేశం పార్టీ హయాంలోనే సాధ్యమని గురజాల ప్రతిమ పేర్కొన్నారు. ఈ మేరకు గుడిపాల మండలంలోని కొత్తపల్లి, వసంతాపురం గ్రామ పంచాయతీలలో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ సతీమణి గురజాల ప్రతిమ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక సంస్థలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత స్వర్గీయ నందమూరి తారకరామారావుదే అన్నారు. 2014 నుండి 2019 వరకు గుడిపాల మండలానికి ఎంపీపీ, జడ్పీటీసీలుగా ఇద్దరు మహిళలే పాలకులుగా ఉన్నారని గుర్తుచేశారు. చంద్రబాబు నాయుడు మహిళలకు అనేక పథకాలను అమల్లోకి తెచ్చారని, మే 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులైన దగ్గుమళ్ళ ప్రసాదరావు, గురజాల జగన్మోహన్‌ను గెలిపించాలని కోరారు. జనసేనా మండల అధ్యక్షుడు రూప్ కుమార్, బీజేపీ నేత స్వామినాథ్ గౌడ్, మాజీ ఎంపీపీ దీపశ్రీ, మాజీ జడ్పీటీసీ సుమతి, మాజీ ఎంపీటీసీలు సెల్వి, విక్టోరియా, మాజీ సర్పంచ్ ఉదయ, టిడిపి నేతలు మురళీ నాయుడు, చల్లా, బాబు, రమేష్ పాల్గొన్నారు.



ముక్కంటి 'పీఠం' ఎవరికో..

- శాంతికాముకులు శ్రీకాళహస్తి ఓటర్లు
- పరిశ్రమలు వెనక్కి... అభివృద్ధి నామమాత్రం





బియ్యపు మధుసూదన్ రెడ్డి (వైసిపి)



బొజ్జల సుధీర్ రెడ్డి (టిడిపి)



డాక్టర్ రాజేష్ (కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి)

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి
శ్రీకాళహస్తి.. ముక్కంటీశుని దివ్యక్షేత్రంగా విరాజిల్లుతుంది.. రాహుకేతు పూజలతో 'దోషాలు' పోతాయని భక్తుల నమ్మకం. అయితే ఇక్కడి 'పాలకుల' దోషాలకు శాంతికాముకులైన శ్రీకాళహస్తి ఓటర్లే 'చెక్' పెడతారు. 2024లో మే 13న జరగనున్న సాధారణ ఎన్నికల్లో వైసిపి సిట్టింగ్ ఎంఎల్ఎ బియ్యపు మధుసూదన్‌రెడ్డి, టిడిపి కూటమి తరపున బొజ్జల సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ తరపున పోతుగుంట రాజేష్‌నాయుడు బరిలో ఉన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం 1951లో ఏర్పడింది. నియోజకవర్గ పరిధిలో శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, రేణిగుంట మండలాలు ఉన్నాయి. ఇక ఇక్కడ ప్రధాన నీటి వనరు తెలుగుగంగ ప్రాజెక్టు. రేణిగుంట పరిధిలో మల్లెమడుగు రిజర్వాయరు ఉండగా... ఏర్పేడు పరిధిలో సదాశివకోన రిజర్వాయరు ఉంది. ఈ నాలుగు మండలాల్లో చెరువుల సంఖ్య గణనీయంగానే ఉంది.

ప్రస్తుత ఓటర్ల వివరాలివీ..

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గత నెల 18వ తేదీ నాటి అధికారిక గణాంకాల ప్రకారం మొత్తం ఓటర్లు 2,45,902మంది ఉన్నారు. ఇందులో పురుషులు 1,18,787మంది, స్త్రీలు 1,27,101మంది, ఇతరులు 14మంది ఉన్నారు. మండలాల వారీగా పరిశీలిస్తే... శ్రీకాళహస్తి గ్రామీణం 44,377మంది, శ్రీకాళహస్తి పట్టణం 63,322మంది, రేణిగుంట 61,350మంది, ఏర్పేడు 43,837మంది, తొట్టంబేడు 33,016మంది ఓటర్లు ఉన్నారు.

ఎపుడెపుడు ఎవరు గెలిచారంటే...

శ్రీకాళహస్తి నియోజకవర్గం 1951లో ఏర్పడింది. 1952 నుంచి ఇంతవరకు ఇక్కడ 16పర్యాయాలు శాసనసభ ఎన్నికలు జరిగాయి. ఇందులో ఏడు పర్యాయాలు కాంగ్రెస్... ఏడు పర్యాయాలు తెలుగుదేశం... స్వతంత్ర అభ్యర్థి ఒకసారి... వైసీపీ ఒకసారి విజయం సాధించాయి. 1952లో అద్దూరి బలరామిరెడ్డి (కాంగ్రెస్) ఇక్కడ నుంచి గెలుపొందారు. అప్పట్లో రాష్ట్రంలోనే అద్దూరికి అత్యధిక మెజార్టీ. అయితే నీలం సంజీవరెడ్డి కోసం ఈయన తన శాసనసభ స్థానానికి రాజీనామా చేయాల్సి వచ్చింది. 1953వ సంవత్సర చివరిలో జరిగిన ఉప ఎన్నికలో నీలం సంజీవరెడ్డి (కాంగ్రెస్) ఇక్కడ నుంచి పోటీ చేసి గెలుపొందారు. 1955లో పత్ర సింగారయ్య (కాంగ్రెస్), 1962లో అద్దూరు బలరామిరెడ్డి (కాంగ్రెస్), 1967లో బొజ్జల గంగసుబ్బరామిరెడ్డి (స్వతంత్ర), 1978లో ఉన్నం సుబ్రహ్మణ్యం నాయుడు (కాంగ్రెస్), 1983లో అద్దూరి దశరథరామిరెడ్డి (టీడీపీ), 1985లో సత్రవాడ మునిరామయ్య (టీడీపీ), 1988లో తాటిపర్తి చెంచురెడ్డి (కాంగ్రెస్), 1989, 1994, 1999లో బొజ్జల గోపాలకష్ణారెడ్డి (టీడీపీ), 2004లో ఎస్సీవీ నాయుడు (కాంగ్రెస్), 2009, 2014లో బొజ్జల గోపాలకష్ణారెడ్డి (టీడీపీ), 2019లో బియ్యపు మధుసూదనరెడ్డి (వైసీపీ) శాసనసభ్యులుగా గెలుపొందారు. శ్రీకాళహస్తి నుంచి ఆరు పర్యాయాలు పోటీ చేసి ఐదు పర్యాయాలు విజయం సాధించిన శాసనసభ్యులుగా బొజ్జల గోపాలకష్ణారెడ్డి రికార్డు సష్టించారు.

2019 శాసనసభ ఎన్నికల ఫలితాలు పరిశీలిస్తే...

2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో శ్రీకాళహస్తి నుంచి బియ్యపు మధుసూదనరెడ్డి (వైసీపీ), బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి (టీడీపీ), నగరం వినుత (జనసేన), కోలా ఆనంద్ కుమార్ (బీజేపీ), డాక్టర్ సముద్రాల బత్తెయ్యనాయుడు (కాంగ్రెస్) పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో బియ్యపు మధుసూదనరెడ్డికి 1,09,541 (55.89శాతం), బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి 71,400 (36.43శాతం), నగరం వినుతకు 5,274 (2.69శాతం), కోలా ఆనంద్ కుమార్ కు 4,004 (2.04శాతం), బత్తెయ్యనాయుడుకు 2,170 (1.11శాతం), నోటాకు 1,169 (0.85శాతం) ఓట్లు పోలయ్యాయి. ఈ ఎన్నికల్లో బియ్యపు మధుసూదనరెడ్డి (వైసీపీ) 38,141ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

దశాబ్దాలుగా దీర్ఘకాలికంగానే అభివృద్ధి పనులు సాగదీత

శ్రీకాళహస్తి మండలం మన్నవరం వద్ద నిర్మించిన ఎన్‌బీపీపీఎల్ విద్యుత్ ఉపకరణాల తయారీ ప్రాజెక్టు అసంపూర్తిగా మిగిలిపోయింది. ఈ ప్రాజెక్టుకు 2010 సెప్టెంబరు 1న అప్పటి భారత ప్రధాని మన్మోహన్ సింగ్ భూమిపూజ చేశారు. ఆ తరువాత కేంద్రంలో ప్రభుత్వం మారడంతో ఈ ప్రాజెక్టు గురించి పట్టించుకునే నాధుడే కరువయ్యారు. తాను అధికారంలోకి వస్తే తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కలలు కన్న ప్రాజెక్టుకు ప్రాణం పోస్తానని వైసీపీ అధినేత జగన్ తన పాదయాత్ర సందర్భంగా హామీ ఇచ్చారు. అయితే అధికారంలోకి వచ్చాక ఆయన మాట తప్పారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే సుమారు 30వేల మందికి ఉపాధి లభిస్తుంది. ఇక సోమశిల-స్వర్ణముఖి అనుసంధాన కాలువ పనులు కూడా ఒకటన్నర దశాబ్దకాలంగా పూర్తి కాలేదు. ఈ కాలువ పనులు పూర్తి చేయాలంటే అటవీశాఖ అనుమతులు రావాలి. ఈ అనుమతి సాధించడంలో పాలకులు విఫలం అవుతున్నారు. ఈ కాలువ పనులు పూర్తి చేస్తే ఏర్పేడు, శ్రీకాళహస్తి మండలాలు సస్యశ్యామలం అవుతాయి. ఇక శ్రీకాళహస్తి మండలం ఇనగలూరు వద్ద ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 2022, జూన్ 23వ తేదీన అపాచీ పరిశ్రమ నిర్మాణానికి భూమిపూజ చేశారు. మొదటి విడతలో రూ.700కోట్లతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు పూర్తయితే సుమారు పదివేల మందికి ఉపాధి లభిస్తుంది. పాలకుల నిర్లక్ష్యంతో ఈ పాదరక్షల పరిశ్రమ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. ఇక తెలుగుదేశం హయాంలో నిర్మించిన 6వేలకు పైగా టిడ్కో గహాలు పేదలకు పంపిణీ చేయకుండా కాలయాపన చేస్తున్నారు. స్వయంగా ముఖ్యమంత్రి హోదాలో జగన్ భూమిపూజ చేసిన జగనన్న కాలనీలు కూడా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. మౌళిక వసతుల లేమితో జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం పూర్తి కాలేదు. అక్కడ కాపురం ఉండటానికి చాలా మంది ఆసక్తి చూపడం లేదు. ఇందుకు కారణం పాలకుల నిర్లక్ష్యం. ఎంతో ఘన చరిత్ర కలిగిన స్కిట్ కళాశాలకు పూర్వ వైభవం లేదు. దీంతో ఇంజినీరింగ్ విద్యకోసం శ్రీకాళహస్తి వాసులు ఇతర ప్రాంతాలకు వలస పోవాల్సిన పరిస్థితి.

పోలీసులకు పట్టుబడిన రూ.16లక్షల 97వేలు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ
జిల్లా వ్యాప్తంగా పోలీసులు బుధవారం ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వేర్వేరు చోట్ల 16 లక్షల 97వేల 500 నగదును స్వాధీనం చేసుకున్నారు. అలిపిరి పోలీసులు కాటన్ మిల్లు వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా ప్రకాశం జిల్లాకు చెందిన ఒక్క వ్యక్తి ద్విచక్ర వాహనం పై కాటన్ మిల్ రైల్వే గేటు వద్ద 12,98,500 నగదుతో వెళుతుండగా ఎలాంటి బిల్లులు లేకపోవడంతో పోలీసులు పట్టుకున్నారు. కరకంబాడి రోడ్డులోని డిమార్ట్ కి ఎదురుగా అన్నమయ్య జిల్లాకు చెందిన వ్యక్తి రూ.1,99,000 ల నగదును తెల్లవారుజామున 2.30గంటలకు వాహన తనిఖీలలో నగదు పట్టుకున్నారు. తిరుపతి కే.టీ. రోడ్ వద్ద వాహనం లను తనిఖీ చేస్తుండగా తిరుపతి టౌన్ కు చెందిన వ్యక్తి వద్ద రూ.2లక్షల నగదును బిల్లు లేని కారణంగా సీజ్ చేశారు. ఎలక్షన్ కోడ్ అమలులో ఉండడంతో నగదును సీజ్ చేసి ఇన్కమ్ టాక్స్ అధికారులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

అలక తీర్చేందుకేనా..!

నేడు వెంకటగిరికి పెద్దిరెడ్డి రాక

ప్రజాశక్తి - వెంకటగిరి రూరల్
వైసీపీ నాయకుల అలక తీర్చడానికి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గురువారం నేదురమల్లి జనార్దన్ రెడ్డి బంగ్లా కు రానున్నట్లు విశ్వాసనీయ సమాచారం. వెంకటగిరి నియోజకవర్గంలో ఎంతో కాలం నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కషి చేసిన సీనియర్ నాయకులు కలిమిలి రాంప్రసాద్ రెడ్డి, వెంకటగిరి మండల పరిషత్ అధ్యక్షులు, తనుజా రెడ్డి భర్త శివారెడ్డి గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా దూరంగానే ఉన్నారు. ఇటీవల కాలంలో పార్టీ మారుతారని, ఆనం వర్గంలో చేరుతారని, బుధవారం జరిగిన ఆత్మీయ సమావేశంలో పాల్గొంటారని వైసిపి సీనియర్ నాయకులకు తెలియడంతో వారిరువురిని బుజ్జగించి పార్టీ ఫిరాయింపుకు అడ్డుకట్ట వేశారు. పెద్దిరెడ్డి పిలుపుమేరకు తిరుపతికి వెళ్లి కలిసినట్లు సమాచారం. మంత్రి సమక్షంలో వైసిపి అభ్యర్థితో కలిసి పని చేసే విధంగా సయోధ్య కుదిరించడం కోసం వస్తున్నారని వైసీపీ క్యాడర్ తెలిపారు.

'వైసిపి'ని ఆదరించండి..!

ప్రజాశక్తి - రామకుప్పం: కుప్పం నియోజకవర్గ అభివృద్ధి, వైసిపి సారథ్యంలో ఎమ్మెల్సీ భరత్ తోనే సాధ్యమవుతుందని ప్రజలు వైసిపిని ఆదరించాలని మండల కన్వీనర్ బాబు రెడ్డి, ఎంపీపీ సుబ్రహ్మణ్యం, జడ్పీటిసి నితిన్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో వైసిపి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మరోమారు వైసీపీని ఆదరించి ఎమ్మెల్యే అభ్యర్థి భరత్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటరులను అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ మురళి, ఎంపిటీసీ తజ్జు, నేతలు బర్కతుల్లా, ఏజాస్, కేశవరెడ్డి, తన్వీద్, సిద్ధప్ప, పెనువేలు సింహా, నయాజ్, తబ్రాజ్, జబిఉల్లా, సిరాజ్, బాల మురుగన్, మహిళా అధ్యక్షురాలు సుధారాణి పాల్గొన్నారు.

వైసిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: నగిరి నియోజకవర్గ అభివృద్ధి చేయడంలో ఆదర్శంగా నిలిచిన మంత్రి ఆర్కే రోజాను మళ్లీ ఇంకా అభివృద్ధి చెందాలంటే రానున్న ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని మంత్రి సోదరుడు వై.కుమారస్వామి అన్నారు. బుధవారం పట్టణంలోని స్థానిక మున్సిపాలిటీ పరిధిలో 24 వార్డులో ఎన్నికల ప్రచారం సాగించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఏ హరి, వైస్‌చైర్మన్లు బి.జయ ప్రకాష్, డి.శంకర్, కౌన్సిలర్లు ఏకాంబరం, ఆలయ కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు.



టిడిపితోనే మహిళలకు ఆర్థిక స్వావలంబన

టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ నెలవల విజయ శ్రీ



ప్రజాశక్తి - ఓజిలి : సూళ్లూరుపేట టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ నెలవల విజయ శ్రీ మండల పరిధిలోని కొండవల్లిపాడు , రుద్రవరం, చుట్టుగుంట గ్రామాల్లో టిడిపి మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు, బత్తిన సీనయ్య శెట్టి, బత్తిన వెంకటసుబ్బయ్య శెట్టి ఆధ్వర్యంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ మంత్రి పరసా వెంకటరత్నం, ఎమ్మెల్యే అభ్యర్థి నెలవల విజయ్ శ్రీ మాట్లాడుతూ టిడిపి హయాంలోనే మహిళలు మరింత ఆర్థిక స్వావలంబన సాధిస్తారన్నారు. సూపర్ సిక్స్ పథకాలు సామాన్యులకు అండగా ఉంటాయన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే మండల పరిధిలోని అన్ని గ్రామాల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నిరంతరం మీకు అందుబాటులో ఉంటానని, తనను ఆశీర్వదించాలని అభ్యర్థించారు. ఆ పార్టీ ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్, బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకట సుబ్బయ్య, పాదర్తి ప్రకాష్ నాయుడు, మహిళా అధ్యక్షురాలు కూచివాడ పవిత్ర రెడ్డి, యద్దల ధనుంజయ రెడ్డి , అల్లా బక్ష, ఖలీల్, వల్లూరు మురళీధర్ రావు, ఆడేరు నాగరాజు, కోటేశ్వరరావు, మల్లికార్జున్ రెడ్డి, ఫ్రాంక్లిన్, సురేష్ రాజు, నాగయ్య, ఓజిలి వెంకటయ్య పాల్గొన్నారు.

గూడూరు నియోజకవర్గాన్ని

మహా నగరాలకు ధీటుగా అభివృద్ధి చేస్తా..

తిరుపతి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చింతా మోహన్



ప్రజాశక్తి - గూడూరు టౌన్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దుగరాజ పట్టణం పోర్టు నిర్మాణ పనులు ప్రారంభించి గూడూరు నియోజకవర్గాన్ని మహానగరాలకు దీటుగా అభివృద్ధి చేస్తామని ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తుందని తిరుపతి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చింతామోహన్ వెల్లడించారు. బుధవారం గూడూరు పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద తిరుపతి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చింతా మోహన్, గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి వేమయ్య ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతా మోహన్ మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎన్నికల్లో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగులందరికీ ఉద్యోగాలు కల్పిస్తుందని, రైతుల రుణమాఫీ చేయడంతోపాటు అనేక సంక్షేమ పథకాలు అందిస్తుందని వెల్లడించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేక సెజ్‌లు ఏర్పాటు చేసి, వేలాది మందికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు.

'అభినయ్'ని ఆశీర్వదించండి: భూమన



ప్రజాశక్తి- తిరుపతి సిటీ: టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి బుధవారం స్థానిక 42వ డివిజన్ పరిధిలో మయాని శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా భూమన కరుణాకర రెడ్డి కరపత్రాలను అందజేస్తూ, భూమన అభినయ్‌ని గెలిపించాలని అభ్యర్థించారు. ఆయన మాట్లాడుతూ డిప్యూటీ మేయర్‌గానే భూమన అభినయ్ తిరుపతిని దేశంలోనే ఓ ఆదర్శ నగరంగా తీర్చిదిద్దారని.. తిరుపతి ప్రజలు ఆశీర్వదిస్తే... ఎమ్మెల్యేగా తిరుపతిని దేశంలోనే అగ్రస్థానంలో నిలబెడుతారన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. తిరుపతిలో మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణ ఆలోచన భూమన అభినయ్‌దే అని అన్నారు. భూమన అభినయ్‌కి గొప్పగా ఆలోచించే సామర్థ్యం ఉందన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ కూటమి వాళ్లు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అడ్డుకోవడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. ఇలాంటి వ్యక్తులను ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. కార్పొరేటర్లు తిరుపతి మునిరామిరెడ్డి, తిరుత్తణి శైలజ, దూది కుమారి, పుల్లూరు అమరనాధ రెడ్డి, పరదేశి నరేంద్ర, నారాయణ, కోఆప్షన్ సభ్యులు మట్లి వెంకటరెడ్డి, శ్రీదేవి, నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, పెంచలయ్య, మల్లం రవిచంద్రారెడ్డి, కేతం జయచంద్రారెడ్డి, లింగం రమేష్, మణ్యం మునిరెడ్డి, కేఎం సత్యా, ముని శేఖర్ రాయల్, ఆరె.అజయ్ కుమార్, విజయా రెడ్డి పాల్గొన్నారు.

సమరానికి సమయం ఆసన్నమాయే..

- నేటి నుంచి నామినేషన్ల పర్వం
- రాజుకుంటున్న ప్రచార వేడి..
- మే 13న పోలింగ్

ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే నాటికి పోలింగ్‌కు 58 రోజులు గడువు ఉంది. అబ్బో ఎన్ని రోజులో అనుకున్నారు. అందులో 33 రోజులు అప్పుడే గడిచిపోయాయి. తుది సమరానికి ఇంకా 25 రోజుల గడువు ఉంది. ఒక్కో రోజు గడుస్తున్న కొద్దీ ప్రధాన పార్టీ అభ్యర్థుల గుండెలు లబ్ డబ్ లబ్ డబ్ అంటూ సరవేగంగా కొట్టుకుంటున్నాయి. ఓ వైపు గ్రామాల్లో ప్రచారాలు చేస్తూ మరోవైపు వివిధ వర్గాల నాయకులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ నేతలంతా తీరిక లేకుండా గడుపుతున్నారు. నేటి నుంచి నామినేషన్ల పర్వం మొదలు కానుండడంతో... పోలింగ్ తేదీ సమీపిస్తుండటంతో ఎన్నికల ప్రచారంలో మరింత దూకుడు పెంచేందుకు సిద్ధమవుతున్నారు.

ప్రజాశక్తి- పూతలపట్టు
నేటి నుంచి ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేయనుంది. నేటి నుంచి 25వ తేదీ మధ్యాహ్నం మూడు గంటల్లోగా అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడానికి అవకాశం ఉంది. ఇప్పటికే కొంతమంది అభ్యర్థులు నామినేషన్ వేయడానికి ముహూర్తం పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఉగాది పర్వదినాన తమ పేరు బలాలు చూసుకుని మంచి ముహూర్తాలు నిర్ణయించుకున్నారు. 19న శుక్రవారం టిడిని అభ్యర్థి మురళీమోహన్, వైసిపి అభ్యర్థి సునీల్ కుమారులు నామినేషన్ దాఖలు చేయబోతున్నట్లు సమాచారం. మిగతా నేతలు ఒకటి రెండు రోజుల్లో నిర్ణయం తీసుకోనున్నారు.

అధినేతల పర్యటనలతో ప్రచార వేడీ..

సార్వత్రిక సంగ్రామం దగ్గర పడుతుండడంతో ఎన్నికల ప్రచారాన్ని మరింత ఉధతం చేయడానికి పార్టీలు సన్నద్ధమవుతున్నాయి. ఇప్పటికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మేమంతా సిద్ధం సభను నిర్వహించి ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. కాంగ్రెస్ రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు షర్మిల పర్యటించారు. ఇదివరకే టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, యోగలం పేరుతో నారా లోకేష్‌లు నియోజకవర్గంలో పర్యటించి తమ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. టిడిపి, వైసిపి అభ్యర్థులు హోరాహోరీగా ప్రచారం నిర్వహిస్తుండగా.. నూతనంగా కాంగ్రెస్ అభ్యర్థిగా ఎమ్మెస్ బాబు పేరు ఖరారు కావడంతో ఆయన ఇంకా ఎలాంటి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనలేదు.

ఇంటింటా ప్రచారానికి మొగ్గు...

ఎన్నికల షెడ్యూల్‌కి ముందు నుంచే గ్రామాల్లో రాజకీయం వేడెక్కింది. పోలింగ్ సమీపిస్తుండడంతో ప్రచారాలను పరుగులు పెట్టిస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఎండలు తీవ్రత పెరగడంతో ఇరు పార్టీలు ఇంటింట ప్రచారానికి ఎక్కువగా మగ్గుచూపుతున్నారు. ఉదయం 6 గంటలకు గ్రామాల బాట పడుతున్నారు. 10 గంటల కల్లా ప్రచారాలు పూర్తి చేసుకుంటున్నారు. ఆ తరువాత ముఖ్య నాయకులతో సమీక్షలు జరుపుతూ గెలుపు వ్యూహాలు పన్నుతున్నారు. గ్రామాల్లోని ప్రజలను తమ వైపుకు తిప్పుకోవడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు.



- ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి అభ్యర్థి మురళీమోహన్ - ఇంటింట ప్రచారం నిర్వహిస్తున్న వైసిపి అభ్యర్థి సునీల్ కుమార్

వన్నెకుల క్షత్రియుల సంక్షేమానికి జిజేఎం ట్రస్టు కృషి

భూమి విరాళంగా అందజేస్తాం: గురజాల

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు జిల్లాలోని వన్నెకుల క్షత్రియుల సంక్షేమానికి జిజేఎం ట్రస్టు ఎల్ల వేళలా కృషిచేస్తుందని ట్రస్టు నిర్వాహకులు, చిత్తూరు అసెంబ్లీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం బీవీ రెడ్డి కాలనీలో తన నివాసంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు సిఆర్ రాజన్ ఇతర వన్నెకుల క్షత్రియ సంఘం నేతలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బీసీల సంక్షేమానికి టిడిపి పెద్దపీట వేసిందని, నారా చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని, తాను టీడీపీలో క్రియాశీలంగా ఉన్నప్పటికీ జిజేఎం ట్రస్టు ద్వారా చిత్తూరు జిల్లాలో అనేక రకాల సమాజసేవలు చేసినట్లు చెప్పారు. వన్నెకుల క్షత్రియుల కమ్యూనిటీ భవనం, వృద్ధాశ్రమం, సత్రాల నిర్మాణానికి అవసరమైన మూడు ఎకరాల భూమిని ట్రస్టు ద్వారా కొనుగోలు చేసి వన్నెకుల క్షత్రియుల సంఘానికి రిజిస్టర్ చేయిస్తామని తెలిపారు. ఒప్పంద పత్రాలపై గురజాల జగన్మోహన్ సంతకాలు చేసి సిఆర్ రాజన్, త్రిమూర్తులకు అందజేశారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకే తమ ఓట్లను వేసి చంద్రబాబు నాయుడుని సీఎం చేస్తామని వన్నెకుల క్షత్రియులు వెల్లడించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కుప్పం, చిత్తూరు, శ్రీకాళహస్తి, చంద్రగిరి నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. సంఘం నేతలు శంకర్, సుబ్రి, ఉదయ్, దేవ, ఉదయకుమార్, అశోక్ కుమార్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



నామినేషన్ ర్యాలీలకు అనుమతి తప్పనిసరి: డిఎస్‌పి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : పోటీ అభ్యర్థులు నామినేషన్ల రోజు నిర్వహించే ర్యాలీలకు తప్పని సరిగా అనుమతి తీసుకోవాలని ఎన్నికల నియమావళిని అతిక్రమించిన వారిపై చట్టపర చర్యలు తీసుకుంటామని గూడూరు డిఎస్‌పి సూర్యనారాయణ రెడ్డి హెచ్చరించారు. గూడూరు లోని సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గురువా రం నుండి నామినేషన్లు ప్రారంభమవుతాయని నామినేషన్లు వేసే అభ్యర్థులు వారి రూట్ మ్యాప్ ర్యాలీకి అనుమతి తీసుకోవాలని కోరారు. సబ్ కలెక్టర్ కార్యాలయానికి వంద మీటర్ల అవతల ర్యాలీని నిలిపివేస్తా మని నామినేషన్ కేంద్రానికి



గూడూరు డిఎస్‌పి సూర్యనారాయణరెడ్డి

ఐదుగురికి మాత్రమే అనుమతి ఉంటుందని పేర్కొన్నారు. ప్రధాన పార్టీ అభ్యర్థుల నామినేషన్ రోజు అదనపు బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాజకీయ పార్టీ నాయకులు ఎన్నికల నిబంధన లు పాటించి పోలీసు లకు సహకరిం చాలని సూచించారు.

చలివేంద్రం ప్రారంభం


మజ్జిగ పంపిణీ చేస్తున్న పాత్రికేయులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పట్టణంలోని స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీ వద్ద శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్, ప్రజాధ్యేయం దినపత్రిక ఆధ్వర్యంలో బుధవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎ కామేష్ చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి తాపం దృష్ట్యా పాదచారులు, వాహన చోదకులు దాహార్తిని తీర్చేందుకు ప్రెస్ క్లబ్, ప్రజాధ్యేయం దినపత్రిక సంయుక్తంగా చలి వేంద్రాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణ వ్యాప్తంగా విరివిగా చలివేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా నీటిని బాగా తాగాలన్నారు. అనంతరం పాదచారులకు, వాహన చోదకులకు మజ్జిగ, మంచి నీరు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు వాటంబేటి రవి, నెల్లూరు శీను, నత్తం హరిబాబు, కావేరిపాకం వెంకటేష్, పేటా లోకేష్, బాబు, జి చంద్ర, ముని చంద్ర, చక్రపాణి, రామచంద్ర పాల్గొన్నారు.

పలువురు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి -కోట : కోట మండలంలోని తిన్నెలపూడి, వెంకన్నపాలెం, ఊనుగుంటపాలెం,కోట,గూడలి గ్రామాల నుండి పలువురు బుధవారం టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా బుధవారం కోట మండలంలోని టీడీపీ మండల కన్వీనర్ మద్దాలి సర్వోత్తమ రెడ్డి నివాసం వద్ద తెన్నేళ్ళపూడి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు గండవరం రవీంద్రారెడ్డి తనయురాలు టిడిపి మహిళా నాయకురాలు గండవరం సుష్మా రెడ్డి ఆధ్వర్యంలో పలు కుటుంబాలు గూడూరు టీడీపీ మాజీ ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్ ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వెంకన్నపాలెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కోకర్ల మధు యాదవ్ ఆధ్వర్యంలో పలువురు టిడిపిలో చేరారు. అంతేకాకుండా గూడలి, కోట, ఊనుగుంటపాలెం గ్రామాల నుండి పలు కుటుంబాలు టిడిపిలో చేరాయి. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు మైనార్టీ నాయకులు షేక్ జలీల్ అహ్మద్, టిడిపి మహిళా నాయకురాలు గండవరం సుష్మా రెడ్డి,నెల్లూరు మోహన్ రెడ్డి,పలగాటి భాస్కర్ రెడ్డి, చిల్లకూరు దశరథరామిరెడ్డి, కొనిశెట్టి రమేష్, పల్లెమల్లు.వెంకట కృష్ణారెడ్డి,షేక్ మస్తాన్ బాష పల్గొన్నారు.

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: పాకాల మండలంలో టిడిపిలోకి వైసీపీ నేతలు క్యూ కడుతున్నారు. కమతం పల్లెలో బుధవారం టీడీపీ పార్లమెంటు అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాద్ రావు ప్రచారం నిర్వహించారు. అనంతరం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో కమతంపల్లికి చెందిన మాజీ ఏఎంసీ చైర్మన్ వై.లింగయ్య నాయుడు,మాజీ సర్పంచ్ వై జ్ఞానేశ్వరి,మాజీ ఎంపీటీసీ బి.వెంకటరమణ, ఎక్స్ ఎంపీటీసీ,మాజీ వార్డ్ మెంబర్ జే రత్నమ్మ,చందు, ముని ప్రభాకర్ ఎక్స్ వార్డ్ మెంబర్,టి అశోక్ ఎక్స్ వార్డ్ మెంబర్,ఎం బాలాజీ రైల్వే కోటర్స్,జి బాబు కరిమితుల్లాబాద్,సాయి సందీప్,యోగి టిడిపిలో చేరారు. వారితో పాటు పలువురు ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

నేడు గుండె వ్యాధి నిపుణుల రాక

ప్రజాశక్తి -కోట : కోట మండలంలోని ఎన్సిఆర్ నగర్ లో ఉన్న జనతా క్లినిక్ వద్దకు నెల్లూరులోని మెడికవర్ హాస్పిటల్ నుండి ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ జయరామ్ అందుబాటులో ఉంటారని జనతా క్లినిక్ డాక్టర్ జగదీష్ తెలిపారు. కోట, వాకాడు, చిట్టమూరు మండలాల పరిధిలో ఉన్న ప్రజలందరూ గుండె వ్యాధి లక్షణాలుతో బాధపడుతున్న ప్రతి ఒక్కరూ గురువారం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు డాక్టర్ అందుబాటులో ఉంటారన్నారు.ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ జగదీష్ తెలిపారు.

అప్రమత్తతతోనే అగ్ని ప్రమాదాల నివారణ

ప్రజాశక్తి - పుత్తూరుటౌన్ : అప్రమత్తతతోనే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చునని అగ్ని మాపక అధికారులు పేర్కొన్నారు. రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో బుధవారం హరి అపార్ట్మెంట్ నందు అగ్నిమాపక విన్యాస ప్రదర్శనలు పుత్తూరులో అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభమ య్యాయని అగ్నిమాపక దళ అధికారి నేతాజీ తెలిపారు. అప్రమత్తతోనే అగ్ని ప్రమాదాలు నివారించవచ్చునని ఆయన అన్నారు. వారోత్సవాలలో భాగంగా పుత్తూరులో ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్, సినిమా థియేటర్, లలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్ని ప్రమాదాల సంభవించినప్పుడు తీసుకోవా ల్సిన జాగ్రత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఉమాపతి, విశ్వనాథం, చంద్రశేఖర్, శ్రీనివాస్, ఢిల్లీ బాబు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకుకు పార్టీ రంగులు తొలగించండి..

ఎంపీడీవోకు వినతి



ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : రూరల్ మండలంలోని తిరుమల కుప్పం దళిత వాడలో నిర్మించిన వాటర్ ట్యాంకుకు కొట్టిన పార్టీ రంగులను తొలగించాలని మాంగాటి రాజశేఖర్ ఎంపీడీవోకు బుధవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ హరిజన వాడకు తాగునీటి ట్యాంక్ ఏర్పాటు చేసి 15 సంవత్సరాలు అవుతోందన్నారు. గతవారం వాటర్ ట్యాంకుకు రంగులు మార్చారని ఆ రంగు అధికార పార్టీకి అనుకూలంగా ఉన్నట్లు ఉందని తెలిపారు. అధికారులు స్పందించి వాటర్ ట్యాంకుకు పార్టీ రహిత రంగును వేయించాలని కోరారు.

వంట గ్యాస్ పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి-పాకాల: మహిళలు వంట గ్యాస్‌పై తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎల్పీజీ గ్యాస్ పట్ల అవగాహన కలిగి ఉండాలని అగ్నిమాపక అధికారి గుణశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నిమాపక వారోత్సవాలలో నాలుగో రోజు బుధవారం పాకాల పట్టణంలోని రవి అపార్టుమెంట్ లోని మహిళలకు వంటగ్యాస్ ప్రమాదాలు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. విద్యుత్ అగ్ని ప్రమాదా లు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది విశ్వనాథం, మనోహర్ రెడ్డి, రాజేంద్ర బాబు, నాగార్జున శ్రీనివాసులు పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన వైసిపి నాయకులు


పెద్దిరెడ్డిని కలిసిన గూడూరు నియోజకవర్గ వైసిపి నాయకులు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని గూడూరు నియోజకవర్గ వైసీపీ నాయకులు తిరుపతి లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బుదవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించి, శాలువాతో సత్కరించి శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న మేరిగ మురళీధర్ విజయానికి వైసిపి నాయకులు కృషి చేయాలని సూచించారని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో గూడూరు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు ఎం ఆర్ సిరెడ్డి, జగనన్న సేవా సమితి అధ్యక్షులు ఊటుకూరు మహేంద్ర రెడ్డి, గూడూరు నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయ కులు, నియోజకవర్గ ఎన్నికల మేనేజ్‌మెంట్ కన్వీనర్ చేవూరు విజయ మోహన్ పాల్గొన్నారు.


వైసిపిలో చేరుతున్న జనసేన నాయకులు

ఆదరించండి.. అభివృద్ధి చేస్తాం..

- ఇంటింటి ప్రచారంలో మేరిగ రేవంత్ చక్రవర్తి


ప్రచారం నిర్వహిస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : 'ఆదరించండి.. అభివృద్ధి చేస్తాం..' అంటూ గూడూరు పట్టణంలోని 13 వ వార్డులో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళి ధర్ తనయుడు రేవంత్ చక్రవర్తి వైసీపీ నాయకులతో కలిసి బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ హయాంలో బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి చెందారన్నారు. వైసీపీతోనే రాష్ట్ర అభివృద్ధి జరిగిందని, మళ్లీ జగన్ మోహన్ రెడ్డిని సీఎం చేయాలని కోరారు. ఈ ఎన్నికల్లో వైసీపీక విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పోణకా దేవసేనమ్మ, వైసీపీ సీనియర్ నాయకులు చేవూరు విజయ మోహన్ రెడ్డి , బత్తిని విజయకుమార్, బొమ్మిడి శ్రీనివాసులు పా ల్గొన్నారు.

వైసిపిలో యువత చేరిక

ప్రజాశక్తి -కోట : కోట మండలంలోని పట్టణ పరిధిలో ఉండే జనసేన నాయకులు మాజీ మండల కన్వీనర్ పురం.హరీష్ ఆధ్వర్యంలో భారీగా యువకులు జనసేన నుండి వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగా.మురళి ఆధ్వర్యంలో వైసిపిలో బుధవారం చేరారు. జనసేన యువకులందరినీ పార్టీలోకి ఆహ్వానించి కండవాలు కప్పారు. ఈ సందర్భంగా పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి, నల్లపురెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, మేరిగ మురళి మాట్లాడుతూ యువకులందరూ వైసిపిలోకి రావడం చాలా సంతోషదాయకంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో యువకులందరూ ఉత్సాహంగా పనిచేసి మన రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డిని సీఎం గా చేసుకోవాల్సిన ఎంతైనా ఉందన్నారు. నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి నివాస గృహం వద్ద యువకులు ఉత్సాహంతో గడిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ పలగాటి. సంపత్ కుమార్ రెడ్డి,కోట బిట్ టు ఎంపిటిసి షేక్. మోవీన్ భాష,తదితర వైసిపి నాయకులు, యువకులు పాల్గొన్నారు.

రామాయణంపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో అంతర్జాల అంతర్జాతీయ సదస్సును సింగపూర్ తెలుగు సమాజం, దశరథ రామ ఫౌండేషన్, అపోలో హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో 'రామాయణం నేర్పే సంస్కారాలు' అంశంపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అపోలో హాస్పిటల్స్ అధినేత డాక్టర్ ప్రతాప్. సి. రెడ్డి మాట్లాడుతూ రామాయణం మనకు ఎన్నో సంస్కారాలు నేర్పుతుందన్నారు. విశిష్ట అతిథి తిరుమల తిరుపతి దేవస్థానం విద్యాశాఖాధికారి డాక్టర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రామాయణం కావ్యంలో లక్ష్మణుడి పాత్ర విశిష్టమైందన్నారు. కళాశాల ప్రిన్సిపల్, అధ్యక్షులు డాక్టర్ నారాయణమ్మ రామాయణం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సింగపూర్ తెలుగు సమాజం పూర్వ అధ్యక్షులు శ్రీ కోటి రెడ్డి, సదస్సు సంచాలకులు డాక్టర్ కృష్ణవేణి, సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షులు జ్యోతీశ్వర్ రెడ్డి, విజయవాడ ఎస్.పి సుప్రజ, రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ కె .మహాదేవమ్మ, సింగపూర్ నుండి పద్మజ, ఆస్ట్రేలియా నుండి భార్గవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరామ నవమి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం , కన్యక పరమేశ్వరి , శ్రీ రాజా రాజేశ్వరి దేవస్థానం , శ్రీ మహా లక్ష్మమ్మమ్మ గుడి , కోదండ రామస్వామి దేవస్థానం, నారాయణమ్మ గుడి , సాయి బాబా గుడి , పలు దేవాలయాల్లో శ్రీ రామ నవమి వేడుకలు వైభవంగా నిర్వహించారు.ప్రత్యేక పూజలు నిర్వహించి దేవస్థాన కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమాల్లో కోడూరు మీరా రెడ్డి, బత్తల రాజేష్, గోపాల్ పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ కోదండరామాలయ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి -రామచంద్రాపురం(చంద్రగిరి): చంద్రగిరిలోని శ్రీకోదండరామస్వామి ఆలయంలో బుధవారం ఉదయం ధ్వజారోహణంతో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా సకలదేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఉదయం 9.05 నుండి 10 గంటల మధ్య వృషభ లగ్నంలో ధ్వజారోహణం ఘట్టాన్ని నిర్వహించారు. ధ్వజపటానికి అర్చకులు ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య ధ్వజపటాన్ని ధ్వజస్తంభంపైకి అధిష్టింపచేశారు. కంకణభట్టార్ శ్రీనివాసభట్టార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీ శ్రీనివాసులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ హరిబాబు, భక్తులు పాల్గొన్నారు. భక్తులకు స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందజేశారు.

బొలెరో నియో ప్లస్‌ను ఆవిష్కరించిన మహేంద్రా

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: ఎస్ యూవీ తయారీ సంస్థ మహేంద్ర అండ్ మహేంద్ర కొత్తగా బొలెరో నియో ప్లస్ 9 సిటరను మార్కెట్ లోకి విడుదల చేసినట్లు ఆ సంస్థ సీఈవో నలినీకాంత్ గొల్లగుంటు తెలిపారు. కొత్త వాహనం ఆవిష్కరణ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ శక్తిమంతమైన, ఎలాంటి ప్రదేశానికైనా వెళ్లగలిగే బొలెరో గుణాలతో బొలెరో నియోం 9-సీటర్ రూపొందించబడింది. దీనికి స్టైలిష్ బోల్డ్ డిజైన్, ప్రీమియం ఇంటీరియర్లు, నియో టెక్నాలజీ అదనం. పెద్ద కుటుంబాలు, సంస్థాగత కస్టమర్లు, టూర్స్, ట్రావెల్ ఆపరేటర్లు, కంపెనీలకు వాహనాలను లీజుకి ఇచ్చే కాంట్రాక్టర్లు మొదలైన వర్గాల అవసరాలకు అనుగుణంగా ఈ ఎస్‌యూవీ రూపొందించామన్నారు. ఇంధనం ఆదా చేసేందుకు, మెరుగైన పనితీరును అందించేందుకు బొలెరో నియోంలో మైక్రో-హైబ్రిడ్ టెక్నాలజీతో భారీ 2.2 లీటర్ ఎంహేక్ డీజిల్ ఇంజిన్ అమర్చారు. బాడీ-ఆన్-ఫ్రేమ్ నిర్మాణం, అత్యంత దృఢమైన ఉక్కు బాడీ షెల్ అనేవి అత్యంత మన్నిక భద్రతను అందించేలా



తీర్చిదిద్దారం. సంరక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాల కోసం ఈబిడితో ఏబిఎస్, డ్యుయల్ ఎయిర్‌బ్యాగ్స్, ఐసోఫిక్స్ చైల్డ్ సీట్స్, ఇంజిన్ ఇమ్మొబిలైజర్, ఆటోమేటిక్ డోర్ లాక్స్ వంటి అధునాతన భద్రతా ఫీచర్లు ఈ ఎస్‌యూవీలో పొందుపరిచామన్నారు. దీనిని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నామినేషన్లకు తరలిరండి

- పార్టీ శ్రేణులకు నాయకుల పిలుపు
- నేడు నామినేషన్ వేయనున్న పలువురు అభ్యర్థులు



చంద్రబాబు నామినేషన్ దాఖలుకు తరలిరండి..!

ప్రజాశక్తి-రామకుప్పం: టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నామినేషన్ దాఖలుకు మండలంలోని నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, కార్యదర్శి నరసింహులు, రాష్ట్ర నేత మునస్వామి కోరారు. బుధవారం టిడిపి పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఈనెల 19న నారా భువనేశ్వరి చంద్రబాబు తరపున నామినేషన్ దాఖలు చేసేందుకు హాజరవుతారన్నారు. గత 35సంవత్సరాలుగా కుప్పం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా చంద్రబాబు తరపున స్థానిక నాయకులే నామినేషన్ దాఖలు చేయడం ఆనవాతిగా వస్తోందన్నారు. ఈసారి ఆయన సతీమణి రావడం విశేషమని చెప్పారు. మండలంలోని వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు మహిళలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రామ్మూర్తి, విజయ్ రెడ్డి, సుబ్రి, వెంకటాచలం, వెంకటరమణ, అవినాష్, మనోహర్, నిసార్, మంజునాథ్, అలివేలమ్మ, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

తొలిరోజే నామినేషన్

ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్: నగరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ గురువారం ఉదయం 9గంటలకు నామినేషన్ వేయనున్నట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. నగరి పట్టణంలోని కొత్తపేట వినాయక గుడి నుంచి ర్యాలీగా బయలుదేరి నగరి బైపాస్‌లో వున్న తహశీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని నామినేషన్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి శ్రేణులు, అభిమానులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

టిడిపి ఎంపీ అభ్యర్థి నామినేషన్ నేడే



ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: చిత్తూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు గురువారం నామినేషన్‌ను దాఖలు చేయనున్నారు. ఆయన తన కుటుంబ సభ్యులు టిడిపి, బిజెపి, జనసేన ముఖ్య నేతలతో కలిసి నామినేషన్‌ను దాఖలు చేయనున్నట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఎలాంటి ఆర్భాటం లేకుండా నేరుగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని నామినేషన్లను చిత్తూరు పార్లమెంట్ రిటర్నింగ్ అధికారికి అందజేయనున్నట్లు స్పష్టం చేశారు.

చిత్తూరు వైసీపీ అభ్యర్థి నామినేషన్‌కు రండి: మణి

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: వైసీపీ చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా గురువారం విజయానందరెడ్డి నామినేషన్ వేయనున్నట్లు ఎస్ఆర్ పురం మండల పార్టీ కన్వీనర్ మణి తెలిపారు. ఈ సందర్భంగా శ్రేణులంతా కలిసి మండలంలోని 49 కొత్తపల్లి మిట్ట నుంచి చిత్తూరుకు తరలిరావాలని కోరారు.

మొదటి రోజే వెంకటేగౌడ నామినేషన్

- అందరూ రావాలని ఎంపీపీ పిలుపు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: వైసీపీ పలమనేరు ఎమ్మెల్యే అభ్యర్థిగా వెంకటేగౌడ గురువారం నామినేషన్ వేయనున్నట్లు బైరెడ్డిపల్లి ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మొగసాల కృష్ణమూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. గురువారం పలమనేరులో నామినేషన్ వేయనున్న సందర్భంగా శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

మానవ హక్కుల కమిషన్ నేషనల్ చీఫ్ సెక్రటరీగా బుల్లెట్ రవి



ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్సి) నేషనల్ చీఫ్ సెక్రటరీ (అడ్మినిస్ట్రేషన్)గా చిత్తూరు జిల్లా, పెనుమూరు మండలానికి చెందిన బుల్లెట్ రవి నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ మానవ హక్కుల కమిషన్ నేషనల్ చైర్మన్ పి.సంపత్ కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో బుధవారం చిత్తూరు నగరంలో బుల్లెట్ రవి విలేకరులతో మాట్లాడారు. జాతీయ మానవ హక్కుల కమిషన్ నేషనల్ కన్వీనర్‌గా బాధితులకు ఇదివరకు తాను అందజేస్తున్న సేవలను కమిషన్ గుర్తించి, తనకు చీఫ్ సెక్రటరీగా అదనపు బాధ్యతలు అప్పగించిందని వెల్లడించారు. రానున్న రోజుల్లో బాధితులకు తన సేవా కార్యక్రమాలను ముమ్మరం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా బుల్లెట్ రవిని జాతీయ మానవ హక్కుల కమిషన్ జిల్లా ప్రతినిధులు, సభ్యులు అభినందించారు.

నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

- పకడ్బందీగా ఏర్పాట్లు
- ఏర్పాట్లను పరిశీలించిన ఆర్వో, డీఎస్పీ

ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్: అసెంబ్లీ నియోజకవర్గానికి నామినేషన్లు స్వీకరించే ప్రక్రియ గురువారం నుంచి ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధిత ఏర్పాట్లు ఎన్నికల అధికారి ఆర్డీవో వెంకటరెడ్డి, నియోజకవర్గ సెక్యూరిటీ ఆఫీసర్ డీఎస్పీ నరసింహ మూర్తి నేతృత్వంలో బుధవారం పకడ్బంధీగా నిర్వహించారు. నగరి తహశీల్దార్ కార్యాలయాన్ని నామినేషన్ కేంద్రంగా ఏర్పాటు చేసినట్లు అధికారులు ఇదివరకే ప్రకటించారు. బుధవారం నామినేషన్‌కు సంబందిత ప్రక్రియలను ముమ్మరంగా నిర్వహించారు. దీనిపై ఆర్వో మాట్లాడుతూ నామినేషన్‌కు సంబందించి ఆర్వో ఆఫీసులో నోటీస్ బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తహశీల్దార్ కార్యాలయం నుంచి వంద మీటర్ల దూరాన్ని లెక్కించి మార్కింగ్‌లు వేయడం జరిగిందన్నారు. మార్కింగ్ చేసిన ప్రాంతం వరకే నామినేషన్‌కు ర్యాలీగా వచ్చేవారిని అనుమతిస్తామని అక్కడి నుంచి 3వాహనాలకు అభ్యర్థితో పాటు ఐదుగురు సభ్యులకు అనుమతి ఉంటుందని, డీఎస్పీ ర్యాంకింగ్ అధికారి ఈ అంశాన్ని పర్యవేక్షిస్తారన్నారు.

గంగాధర నెల్లూరు: అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎమ్మెల్యే అభ్యర్థులు నామినేషన్ల ప్రక్రియకు ఏర్పాట్లు పూర్తి చేసామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటశివ తెలిపారు. బుధవారం తహసిల్దార్ ఆఫీస్‌లో విలేకరుల సమావేశంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటలలోపు వరకే ఎమ్మెల్యేగా పోటీ చేసే అభ్యర్థుల నుంచి నామినేషన్ల దరఖాస్తు ఫారాలను స్వీకరిస్తానన్నారు. నామినేషన్ కార్యాలయ కేంద్రంలోకి ఎమ్మెల్యే అభ్యర్థితో పాటు నలుగురు వ్యక్తులను మాత్రమే నామినేషన్ దాఖలు చేయడానికి కేంద్రంలోకి అనుమతిస్తామని మాత్రమే ఆర్వో కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందన్నారు. నామినేషన్ దాఖలు చేసే ఎమ్మెల్యే అభ్యర్థులతో పాటు వారి నేతలు కార్యకర్తలు 144 సెక్షన్ అమలులో ఉన్నచోట ఎక్కడ టపాసులు కాల్చడం చేయరాదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఆర్ఓ రవి, డిటి తులసిరామ్, ఎన్నికల డిటి విజయ్ కృష్ణ, సర్వర్ గణేష్, ఏఎస్ఓ ఆనందమోహన్, పాల్గొన్నారు.



నగరిలో

పక్కాగా రూట్ మ్యాప్

- రాకపోకలకు అవరోధాలు లేకుండా చూడాలి
- మౌలిక సదుపాయాలు పక్కాగా ఉండాలి
- పోలింగ్ కేంద్రాల పరిశీలనలో ఏఆర్వో, కమిషనర్ డాక్టర్ జె.అరుణ



ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం సంబంధించి నగరపాలక పరిధిలో పోలింగ్ కేంద్రాల రూట్ మ్యాప్‌ను ఏఆర్వో, కమిషనర్ డాక్టర్ జె.అరుణ బుధవారం పరిశీలించారు. పీవీకేఎన్ కళాశాల నుంచి రూట్ నెంబర్ 12ను సంబంధిత సెక్టోరల్ అధికారి, రూట్ ఆఫీసర్, ఎస్‌హెచ్‌వోలతో కలిసి పరిశీలించి, సంబంధిత పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. బాలాజీ నగర్ ప్రాథమిక పాఠశాల, లిటిల్ ఫ్లవర్ పాఠశాల, బిఎస్ కణ్ణన్ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలల్లో తొమ్మిది పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. రూట్ మ్యాప్ ప్రకారం పోలింగ్‌కు సంబంధించిన వాహనాలు రాకపోకలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలన్నారు. నగర పాలక పరిధిలోని అన్ని రూట్లను సంబంధిత రూట్, సెక్టార్ అధికారులు పరిశీలించి ఎలాంటి అవరోధాలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పన, ఏర్పాట్లను తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల పరిసరాలు, మరుగుదోడ్లను శుభ్రంగా ఉంచాలని ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. ఇన్‌ఛార్జ్ ఏసీ రామకృష్ణుడు, ఎంఈ గోమతి, ఎంహెచ్వో డా.అనిల్ కుమార్ నాయక్, డీఈలు వెంకట ప్రసాద్, రమణ, చిన్నయ్య, లోకనాథం, పాల్గొన్నారు.

జడ్జి కరుణకుమార్‌కు ఘన వీడ్కోలు



ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరి కరుణకుమార్‌కు చిత్తూరు స్మార్ట్ సిటీ డెవలప్మెంట్ సొసైటీ తరపున వీడ్కోలు సభ జరిగింది. సొసైటీ ఆఫీస్ బేరర్స్, ఎగ్జిక్యూటివ్ కమిటీ ఆయనను శాలువలతో సన్మానించారు. ఆయన మాట్లాడుతూ నెల్లూరుకి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి సీనియర్ డివిజన్‌కు ప్రభుత్వం బదిలీ చేసిందని, చిత్తూరులో తన శక్తి మేర నగర ప్రజలకు సేవలందించడంలో ముందున్నానని, అలాగే సొసైటీ "దేశమును ప్రేమించమన్న మంచి అన్నది పెంచుమన్న" అన్న స్ఫూర్తితో నగర ప్రజల సమస్యలపై శంఖారావం పూరించి నగర అభివృద్ధికై పాటుపడడం చాలా హర్షనీయమని అన్నారు. బదిలీపై వెళ్లినా నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే సొసైటీకి నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఎంతో ఓర్పుతో సమయం తీసుకుని సొసైటీకి సహాయ సహకారాలు అందించిన కరుణామ యుడైన కరుణకుమార్ బదిలీపై వెళ్లడం చాలా బాధాకరమని ప్రెసిడెంట్ తాండవ మూర్తి, ఎగ్జిక్యూటివ్ సభ్యులందరూ ముక్తకంఠంతో బాధపడ్డారు. శివకుమార్, సత్య, గోపీనాయక్, కృష్ణ సింగ్, బొట్టు స్వామి, శ్రీనివాస బాబు, మోతి, చిన్నా పాల్గొన్నారు.

హెచ్ఐవిపై అవగాహన

ప్రజాశక్తి-యాదమరి: హోప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కినాటంపల్లి పంచాయతీ జీవి కాలనీ, షికారి కాలనీ గ్రామంలో హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఢ్రీ థామస్ కళా బృందం వారిచే హెచ్ఐవి ఎయిడ్స్‌పై జానపద పాటలు, నాటకం వేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హోప్ సంస్థ డైరెక్టర్ విజయ కుమారి నేతృత్వం వహించారు. కార్యక్రమంలో జ్యోతి, జయరాం, దొరసామి, చిన్నయ్య, బాబు, జకర్యా, ఏఎన్ఎం శిల్ప, ఆశా కార్యకర్తలు అంజలి, రూబీ, రమాదేవి పాల్గొన్నారు.

వైభవంగా గంగమ్మ జాతర



ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్: నగరి రూరల్ మండలం మాంగాడు గ్రామంలో గంగమ్మ జాతర వేడుకలు బుధవారం వైభవంగా జరిగాయి. డప్పువాయిద్యాల మధ్య గంగమ్మ మంగళవారం రాత్రి ఊరిమధ్యలో వేసిన వేపాకు గుడిశెకు వచ్చి చేరింది. మహిళలు అధిక సంఖ్యలో అమ్మవారికి చీరలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. వేపాకు సారెలు సమర్పించి తడిబట్టలతో అంగప్రదక్షిణం చేశారు. గంగమ్మను దర్శంచుకొని మొక్కులు తీర్చుకున్నారు. బుధవారం సాయంత్రం గంగమ్మను డప్పువాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్ళి పొలిమేర దాటించారు.

ఓటు ప్రాధాన్యతను తెలుసుకోవాలి: ఎంపీడీవో

ప్రజాశక్తి-యాదమరి: ఓటు ప్రాధాన్యతను తెలుసుకొని వినియోగించుకునేందుకు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో సింగన్న అన్నారు. బుధవారం సూచి స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో మండలంలోని అంగన్వాడి వర్కర్స్‌కు, వివోఏలకు, సంఘం సభ్యులకు ఓటుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్య దేశంలో ఓటుకు అత్యంత ప్రాధాన్యత ఉందని, ప్రతి ఓటరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళలకు ప్రతి ఒక్కరికి ఓటుపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించే బాధ్యత మనపై ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం కల్పనత రెడ్డి, వెలుగు సీసీలు బాలసుబ్రమణ్యం, లక్ష్మీపతి, వెంకటేష్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన



ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా అగ్నిప్రమాద నివారణపై ప్రజలకు అగ్నిమాపక అధికారి సుబ్బరాజు అవగాహన కల్పించారు. మంగళవారం నగరి మండలంలోని గుండ్రాజుకుప్పం గ్రామంలో పర్యటించిన ఆయన అగ్నిప్రమాదాల నివారణ, మంటలను అదుపుచేసే ప్రక్రియలపైనా డెమో చేసి చూపించారు. మంటలు ఎక్కువగా ఏర్పడినప్పుడు వాటిని ఎలా ఆర్పాలో ప్రత్యక్షంగా చేసి చూపారు. కార్యక్రమంలో సిబ్బంది చంద్రశేఖర్ రాజు, ప్రవీణ్‌కుమార్, విజయ, మోహన్, ప్రకాష్, రామచంద్రయ్య, కోటేశ్వర రావు, మధు, లోకయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పోరాటాలకు సన్నద్ధం కావాలి: ఏఐటీయూసీ

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: కార్మిక, ఉద్యోగ సమస్యల పరిష్కారంలోనూ, వారి హక్కులను కాల రాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు సన్నద్ధం కావాలని ఏఐటీయూసీ నాయకులు పిలుపునిచ్చారు. చిత్తూరు నగరంలోని ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం ఎస్టియు కార్యాలయంలో దాసరి చంద్ర అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐటియుసి చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా ఎన్నికల అధికారులు కార్మిక సంఘాలకు సంబంధించిన జెండాల స్తంభాలపై ఎన్నికల సాకుతో మూసి వేయడం, తెల్ల పెయింట్ వేయడం అన్యాయం అన్నారు. మే నెల 1వ తేదీన "మేడే" కార్మిక దినోత్సవం జరుపుకోవడానికి సభలు నిర్వహించుకోవడానికి ఎన్నికల అధికారులు అనుమతి మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో నాయకులు గోపీనాథ్, మని తదితరులు పాల్గొన్నారు.




పొలాల్లో గజ బీభత్సం

ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్: పంట పొలాల్లో ఒంటరి ఏనుగు భీభత్సం సృష్టించింది. మామిడి, కొబ్బరి చెట్లను విరిచేసి ధ్వంసం చేసింది. బంగారుపాళ్యం మండలం పాలేరు సమీపంలోని మోతకుంట వద్ద మంగళవారం రాత్రి స్వైరవిహారం చేసింది. రైతులు గోపి, చలపతి, రామయ్య, శివరాంలకు సంబంధించిన మామిడి చెట్లు, కొబ్బరి చెట్లు, పనస చెట్లును విరిచేసింది. దీంతో తీవ్ర నష్టం వాటిల్లిందని బాధిత రైతులు తెలిపారు. ప్రభుత్వం సాయం చేసి ఆదుకోవాలని కోరారు. అటవీ అధికారులు చొరవ తీసుకొని ఏనుగును అటవీ ప్రాంతంలోకి మళ్లించాలని వేడుకున్నారు.

వేతనాల కోసం కార్మికుల ఆందోళన



వేతనాల కోసం కార్మికుల ఆందోళన

ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్: శ్రీని ఫుడ్ పార్క్‌లోని సువేరా ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులకు గత రెండు నెలలుగా వేతనాలు అందకపోవడంతో కార్మికులు బుధవారం ఫ్యాక్టరీ ఆవరణలో నిరసన కార్యక్రమం చేపట్టారు. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలంలోని మొగిలి గ్రామ సమీపంలోని శ్రీని ఫుడ్ పార్క్ పరిధిలో ప్రైవేట్ యాజమాన్యంలో సువేరా ఫ్యాక్టరీ నిర్వహిస్తున్నారు. ఇందులో సుమారు 100మందికి పైగా కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. మొగిలి గ్రామానికి చెందిన ఓ కాంట్రాక్టర్ ఆధ్వర్యంలో వీరు ఒప్పంద కార్మికులుగా పనిచేస్తున్నారు. వీరికి రోజువారి కూలీగా పని సామర్థ్యాలను బట్టి ఒక్కొక్కరికి రూ.400 నుంచి రూ.550వరకు చెల్లించే ప్రాతిపదికన తీసుకోవడం జరిగింది. గడచిన రెండు నెలలుగా కాంట్రాక్టర్ వీరికి జీతాలు ఇవ్వడం లేదు జీతాల కోసం కార్మికులు ప్రశ్నిస్తే యాజమాన్యం ఇవ్వలేదు వారు ఇస్తే మీకు చెల్లిస్తామని ఇష్టం ఉంటే పని చేయండి లేకుంటే మానేయండి అని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని బాధిత కార్మికులు వాపోయారు. రెండు నెలలుగా వేతనాలు అందక తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పండుగ రోజు కూడా పస్తులు ఉండాల్సిన పరిస్థితులు వచ్చాయని పలువురు కార్మికులు తెలిపారు. ఇకనైనా కార్మిక శాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని న్యాయం చేయాలని పలువురు కార్మికులు కోరుతున్నారు.

'పెండింగ్ వేతనాలు చెల్లించాలి'

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ద్రావిడ యూనివర్సిటీలో గత 8నెలలుగా జీతాలు అందకుండా 254మందికి పైగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని జిల్లా కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ కమిటీ చైర్మన్ చైతన్య బుధవారం ఓ ప్రకటనలో కోరారు. ఉద్యోగుల కుటుంబాలు ఆకలి బాధలతో కన్నీళ్లు పెట్టుకొని పోరాటం చేస్తున్న ఉద్యోగుల ఆందోళనకు బాధ్యుడు అయిన యూనివర్సిటీ రిజిస్ట్రార్‌ను జిల్లా కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ వేతనాల చెల్లింపు చట్టం 1936 ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఉద్యోగుల ఆకలి కేకలు కలెక్టర్‌కు వినిపించడం లేదా? రాష్ట్ర ప్రభుత్వ అదీనంలో పని చేస్తున్న ద్రావిడ యూనివర్సిటీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు గత 8నెలలుగా వేతనాలు చెల్లించని యూనివర్సిటీ రిజిస్ట్రార్, ఫైనాన్స్ అధికారులపై కలెక్టర్ ఎందుకు చర్యలు తీసుకోలేదని చైతన్య ప్రశ్నించారు. వెనువెంటనే వేతనాలు చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.

బహిరంగ సభ విజయవంతం

- సహకరించిన అధికారులు ధన్యవాదాలు
- కాంగ్రెస్ పార్టీ పలమనేరు అభ్యర్థి శివశంకర్

ప్రజాశక్తి-పలమనేరు: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చేపట్టిన బహిరంగ సభ విజయవంతమైందని, సహకరించిన అధికారులు, పార్టీ శ్రేణులకు ఆ పార్టీ పలమనేరు ఎమ్మెల్యే అభ్యర్థి శివశంకర్ ధన్యవాదాలు తెలిపారు. సభ దిగ్విజయం కావడం ఆనందంగా ఉందన్నారు.



కార్మిక, కర్షకులకు తోడుగా ఉంటాం



- అభివృద్ధి కోసం ఇండియా ఫోరంని గెలిపించండి
- జీవకోనలో సిపిఐ అభ్యర్థి పి.మురళి ప్రచారం

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: కార్మిక, కర్షకులకు అనునిత్యం తోడుగా నిలుస్తామని, ఇండియా ఫోరంని బలపరచి తిరుపతి సీపీఐ అభ్యర్థి పి.మురళిని గెలిపించాలని సీపీఎం, సీపీఐ నేతలు కోరారు. బుధవారం జీవకోన ప్రాంతంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంచుతూ సీపీఐ అభ్యర్థి పి.మురళిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఆటో, భవన నిర్మాణ కార్మికులు, వీధి వర్తక వ్యాపారస్తులు ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా పి.మురళి మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న ప్రజల పక్షాన అనునిత్యం తోడుగా ఉంటూ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాగంటి గోపాల్ రెడ్డి, సిపిఎం తిరుపతి నగర కార్యదర్శి టి.సుబ్రమణ్యంలు మాట్లాడుతూ ఇల్లు లేని పేదలందరిని సమీకరించి భూ పోరాటాలు నిర్వహించి తిరుపతి నగరంలో 26కాలనీల నిర్మాణం చేపట్టిన ఘనత వామపక్ష పార్టీలకు చెందుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఇంటి పట్టాల కంటే కమ్యూనిస్టు పార్టీల ఇచ్చిన ఇండ్లే ఎక్కువగా ఉన్నాయని ప్రభుత్వాలు మారుతున్న కమ్యూనిస్టు పార్టీలు వేసిన కాలనీలో అభివృద్ధి కావడం లేదని, ప్రభుత్వాలకు, అధికారులకు చిత్తశుద్ధి లేదన్నారు. జీవకోన ప్రాంతం అభివృద్ధి కావాలని ఆకాంక్షించారు. ఈ ప్రాంతంలో నివాసముంటున్న భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ చట్టం అమలు కావాలన్నా వారికి రక్షణ కావాలన్నా కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థికి మురళి గెలవాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు టి.జనార్ధన్, నగర కార్యదర్శి విశ్వనాథం, కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ, ప్రజా సంఘాల నాయకులు శివారెడ్డి, బండి చలపతి, ఎండి రవి, వైఎస్ మణి, సిహెచ్ శివకుమార్, ఎం. శివ కేవైరాజా శ్రీరాములు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


కనుమరుగవుతున్న పరిశోధనాత్మక జర్నలిజం

శ్వేత సంచాలకులు భూమన్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): పరిశోధనాత్మక జర్నలిజం కనుమరుగు అవుతోందని, ఒక సంఘటనను క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి వార్తలు రాసే విధానం దూరమవుతోందని టిటిడీ శ్వేత సంచాలకులు భూమన్ సుబ్రహ్మణ్యం రెడ్డి అన్నారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో అక్షరానికి పట్టాభిషేకం కార్యక్రమానికి భూమన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు సోషల్ మీడియా ద్వారా వచ్చే సమాచారాన్ని సేకరించి వార్తలుగా అందించే విధానం ఎక్కువైందని, దీని ద్వారా నిక్కార్సైన జర్నలిజం మరుగునపడి, జర్నలిజంలో విలువ వలు దిగజారిపోతున్నాయన్నారు. జర్నలిజంలో విలువలు కాపాడాల్సిన బాధ్యత సీనియర్ జర్నలిస్టులపైనే ఉందన్నారు. గతంలో రాయలసీమ ఉద్యమాలు, సమైక్యాంధ్ర ఉద్యమాలు, ప్రజా సమస్యలపై జర్నలిస్టులు పరిశోధనాత్మకమైన కథనాలు రాసేవారని, ఆ కథనాలకు ఎంతో విలువ ఉండేదని జర్నలిస్టులకు కూడా రాసే వార్తలలో సంతృప్తి, ప్రజల్లో ఎంతో గౌరవం సంపాదించి పెట్టేయని గుర్తు చేశారు. నేడు వార్తలలో తగిన సత్తా కనిపించడం లేదన్నారు. త్వరలో టిటిడి ఆధ్వర్యంలోని ఉద్యోగుల శిక్షణ సంస్థ శ్వేతలో జర్నలిస్టులకు వృత్తి నైపుణ్యత, తదితర అంశాలపై శిక్షణను ఏర్పాటు చేస్తామని, జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శ్రీశ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టులకు అక్షరానికి పట్టాభిషేకం పేరిట శ్రీరామనవమి పర్వదినాన సన్మానించడం చాలా మంచి శుభ పరిణామన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణకు ముందుకొచ్చిన శ్రీ శ్రీ కళా వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరవ జయపాల్ ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులకు భూమన్ సుబ్రహ్మణ్యం రెడ్డి చేతులు మీదుగా సన్మానం చేసి, జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, ఫోటో జర్నలిస్టులు శ్రీధర్, పివి రవికుమార్, గిరిధర్, రామచంద్ర, రత్నం, మాధవ, యాసీన్ బాషా, మోహన్, గిరిబాబు, నరేంద్ర కుమార్, డీవి ప్రకాష్, లక్ష్మయ్య నాయుడు, మోహన్ రావు, సోమశేఖర్, ప్రదీప్, సుబ్రహ్మణ్యం, రవివర్మ, గౌస్ బాషా, పూర్ణ, సుబ్రమణ్యం రెడ్డి, శ్రీ శ్రీ కళా వేదిక రాష్ట్ర మహిళా కార్యదర్శి ధనాశి ఉషారాణి, రాష్ట్ర కార్యదర్శి రాళ్లపల్లి రజని, జిల్లా ఉపాధ్యక్షులు హేమామాలిని, జిల్లా మహిళా కార్యదర్శి మహేశ్వరి, జిల్లా కార్యదర్శి జి సుబ్రమణ్యం, రండ్రాసి రుద్ర, రెడ్డి ప్రసాద్ పాల్గొన్నారు.



వైభవంగా కాశీ విశ్వేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-రామకుప్పం: మండలంలోని అన్నపూర్ణాంబ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఆలయ పాలకమండలి వారు అత్యంత వైభవంగా ప్రారంభించారు. బుధవారం శ్రీరామనవమి పురస్కరించుకొని ఉదయం స్వామివారికి రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం నిర్వహించి భక్తులకు దర్శన ఏర్పాటు చేశారు. సాయంత్రం స్వామి వారి ఉత్సవ మూర్తులను వేద పండితులు సుందరంగా అలంకరించి, నంది వాహన ఉత్సవంపై అధిరోహించి, ఆలయ మాడవీధుల్లో విహరింపజేశారు. భక్తాదులు అడుగడుగునా కొబ్బరికాయలు కొట్టి, కర్పూర హారతిలిచి మొక్కులు తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉభయ దారులుగా రైతు సంఘం వారు వ్యవహరించారు.